నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శుక్రవారం మార్చి 14, 2025

భర్త హత్యకు భార్య కుట్ర

ఐదుగురు అరెస్టు

వరంగల్ జిల్లా ఆకులతండా గ్రామంలో ఘటన

నవతెలంగాణ-నర్సంపేట

భర్తను హత్య చేసేందుకు భార్య కుట్ర పన్నిన కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని ఆకులతండా గ్రామానికి చెందిన ధారవత్ సుమన్, మహేశ్వరం గ్రామం అమృతండాకు చెందిన మంజులకు 2018లో వివాహమయింది. వీరికి ఒక కూతురు ఉంది. హైదరాబాద్‌లోని చార్మినార్ వద్దనున్న ఐడీబీ బ్యాంకులో సుమన్ ఉద్యోగం చేస్తున్నాడు. రెండేండ్ల క్రితం భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు రావడంతో మంజుల తన పుట్టింటికి వచ్చింది. అప్పటి నుంచి వారిద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. ఇటీవల మంజుల తన భర్త సుమన్ హత్యకు కుట్ర పన్నింది. ఆకులతండాకు చెందిన మూడు గోపిని ఆశ్రయించి తన భర్తను చంపితే డబ్బులు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకొంది. ఈ మేరకు రూ.30వేలు అడ్వాన్స్‌గా ఇచ్చింది. ఈ హత్య చేయడానికి రాయపర్తికి చెందిన భానోతు నరేష్, గుగులోతు మల్లేష్ అనే ఇద్దరితో కలిసి ప్లాన్ చేశారు. సుమన్ ఆకులతండాలోని తన ఇంటికి ఈ నెల 14న హోళీ పండుగకు వస్తాడని తెలుసుకొని వ్యూహం పన్నారు. ఇంతలో భానోతు నరేష్ అనే వ్యక్తి ధారవత్ సుమన్‌కు ఫోన్ చేసి తనను హత్య చేయడానికి కిరాయి మనుషులు తిరుగు తున్నారని, డబ్బులు ఇస్తే పూర్తి సమాచారం ఇస్తానని బేరసారాలాడాడు. దాంతో సుమన్ అంగీకరించగా తన భార్య మంజుల హత్య చేయడానికి పన్నాగం పన్నిందనే సమాచారం ఇచ్చాడు. వెంటనే అప్రమత్తమైన సుమన్ నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు నరేష్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా హత్య కుట్రను అంగీకరించాడు. ఆ తర్వాత మంజులను అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. ఈ హత్య కుట్రలో మంజుల బావ ములుగు మండలం అన్నంపెల్లి గ్రామానికి చెందిన పోరిక మోతీలాల్ కూడా ఉన్నట్టు మంజుల పోలీసుల విచారణలో ఒప్పుకొంది. సుమన్ హత్య కుట్ర కేసులో ఈ ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు ఎస్ఐ తెలిపారు.

సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-వరంగల్

సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు ప్రజలకు పలు సూచ నలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను విని యోగిస్తూ హెూలీ పండుగను ప్రశాంత వంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెూలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాల్సి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు,వాహనాలపై రంగు లు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. హెూలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబ డుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

మరమ్మతులు లేక.. నీరు అందక !

బడ్జెట్‌లో నిధులు కేటాయించి సాగు నీరందించాలి

సీపీఐ(ఎం), రైతు సంఘం నేతల డిమాండ్

నవతెలంగాణ-మరిపెడ/జనగామ/పాలకుర్తి

మహబూబాద్ జిల్లాలోని డీబీఎం-60 తలంపాడు కాలువ కింద, డీబీఎం-48 వేన్నవరం ఉపకాలవ కింద ఉన్న ఎస్సారెస్పీ కాలువలు నీళ్ల లేకవెలవెలబోతున్నాయి. వర్దన్నపేట మండలం కోకపాక నుండి ఖమ్మం రూరల్ తీర్థాల వరకు డీబీఎం 48 కాలువ తవ్వారు. తొర్రూరు మండలం పటేల్ గూడెం నుండి తలంపాడు వరకు తవ్విన ఎస్సారెస్పీ డీబీఎం-60 కాలువ నామాత్రంగానే తవ్వి మరమ్మతులు పూర్తి చేయకుండా వదిలేశారు. దీంతో చివరి ఆయకట్టు వరకు రైతులకు తాగనీరు అందకుండా ఉన్న పరిస్థితి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ రెండు కాలువల కోసం సుమారు రూ.110 కోట్లు ఖర్చు చేసినట్లు ఆనాటి ప్రభుత్వం చెప్పగా ఆ పనులు పూర్తి చేయకుండానే నిధులను దుర్వినియోగం అయినట్లు సమాచారం. కాలువల మరమ్మతులకు 150 కిలోమీటర్లకు సుమారు రూ:200 కోట్లు ఖర్చు కానున్నట్లు ఇంజనీరింగ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సాగునీటి జలాల మరమ్మతుల కోసం నిధులు కేటాయించాలని ఈ ప్రాంత రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్, రాయపర్తి, నర్సింహులపేట, మరిపెడ, నెల్లికుదురు, కురవి, డోర్నకల్ మండలాలకు ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం, కూసుమంచికు సుమారు 150 కిలోమీటర్ల మేరకు కాలువలు ఉన్నాయి. వీటి మండలాల పరిధిలో లక్షా 26వేల ఎకరాలు ఆయకట్టు ఉంది. కాలువలకు మరమ్మతులు చేపడితే సాగునీటి కష్టాలు తీరతాయని పలువురు పేర్కొంటున్నారు.

అలాగే జనగామ జిల్లాలోని పంటలకు దేవాదుల ప్రాజెక్టు నీరు అందక దేవరుప్పుల, బచ్చన్నపేట, పాలకుర్తి మండలాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉంది. స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి నవాబ్‌పేట రిజర్వాయర్ ద్వారా మండలంలోని వాగు అవతలి గ్రామాలకు నీళ్లు అందాల్సి ఉన్నది. ఇప్పటివరకు దేవాదుల నీటిని వదల లేదు. పాలకుర్తి మండలంలోని కోతులబాధ, ఈరవెన్ను, శాతాపురం, మాధాపురం, ధర్మాపురం గ్రామాల్లో ఆలస్యంగా దేవాదుల నీటిని విడుదల చేశారు.

పూర్తి కాని పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లు ?

రైతాంగానికి సాగునీరు అందించేందుకు చేపట్టిన పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు నేటికీ పూర్తి కాలేదు. పనులు పూర్తి చేసేందుకు 2025-26 బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని స్థానిక రైతులు కోరుతున్నారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లకు మరో రూ.100కోట్లు బడ్జెట్‌లో కేటాయించి పనులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని రైతులు సూచిస్తున్నారు. కాగా, వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో జలయజ్ఞం పేరుతో రిజర్వాయర్ల నిర్మాణానికి గంపగుత్తగా టెండర్లు వేశారు. పాలకుర్తి రిజర్వాయర్‌కు రూ.66 కోట్లు, చెన్నూరు రిజర్వాయర్‌కు రూ.96 కోట్లు కేటాయించారు. 30 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా రిజర్వాయర్ పనులను పూర్తి చేసేందుకు బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేక దష్టి పెట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. రిజర్వాయర్లను పూర్తిచేస్తే పాలకుర్తి రిజర్వాయర్ ద్వారా 7515 ఎకరాలకు, చెన్నూరు రిజర్వాయర్ ద్వారా 25165 ఎకరాలకు సాగునీరు అందుతుంది.



జిల్లాలో ఉన్న సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి



జిల్లాలో సాగు తాగు నీరు అందించేందుకుగాను గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా ఫేస్ 1, 2, 3 ద్వారా పనులు మొదలుపెట్టారు. కానీ మొదటి రెండవ దశలో ప్రారంభమైన పనులు ఇంకా పూర్తి కాలేదు, అనేక చెరువులు కుంటలకు నీళ్ల పంపించేందుకుగాను మొదలుపెట్టిన కాలువలు ఇప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో నిర్మించలేదు. అలాగే జిల్లాలోని పాలకుర్తి, చెన్నూరు, ఉప్పుగల్లు ప్రాజెక్టుల నిర్మాణాలు నిధులు లేక అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అలాగే కొన్ని ప్రాంతాలలో కాల్వల నిర్మాణానికి భూసేకరణ కూడా పూర్తి కాలేదు. జిల్లాలో మొదలుపెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలంటే అదనంగా ప్రభుత్వం రూ. 1000 కోట్లు నిధులు కేటాయించాలి. 2025-26 సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి సరిపడా నిధులు కేటాయించాలి. లేకుంటే ప్రాజెక్టుల నిర్మాణం ఆగిపోయి రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వ లక్ష్యం నీరు కారుతుంది.

- ఎం కనుకరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, జనగామ

కాలువలు లేని గ్రామాల్లో భూగర్భ జలాలు పడిపోయాయి. బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట, అలీంపూర్, పోచన్నపేట, రామచంద్రాపూర్, కొన్నె చెరువుల్లో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. జిల్లా వ్యాప్తంగా మెదలుపెట్టిన ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తేనే రైతుల చివరి ఆయకట్టుక వరకు సాగునీరందే పరిస్థితి ఉంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులకు అదనంగా రూ.1000 కోట్లు కేటాయించాల్సి ఉందని రైతు సంఘాలు, సీపీఐ(ఎం) నేతలు పేర్కొంటున్నారు. రాష్ట్ర బడ్జెట్‌లోనైనా జిల్లా ప్రాజెక్టులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ హామీలు నీటి మూటలే ?



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్, మహబూబాద్ నియోజకవర్గాలకు సాగునీరు అందించటానికి ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను చూపుతున్నాయని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగునీటి జలాల కోసం సుమారు 110 కోట్లు కేటాయించగా ఆ నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా కాంట్రాక్టర్లు ఆనాటి ప్రభుత్వం కుమ్మక్కై నిధులను స్వాహా చేశారు. ఫలితంగా డిపిఎం 48 కాల్వకు మరమ్మతులు నోచుకోలేదు. పనులు పూర్తి చేయకుండానే కాలువలను స్థికరణ కాలేదు. సదర్ కాంట్రాక్టర్ గాలికి వదిలేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్ సమావేశంలో నైనా నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో కాలువలకు నీరు అందే విధంగా చూడాలి.

-శెట్టి వెంకన్న, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, మహబూబాబాద్

పెండింగ్ రిజర్వాయర్లను పూర్తి చేసేందుకు సీఎం స్పందించాలి



పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను పూర్తిచేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి. ఈనెల 16న జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ పర్యటనలో భాగంగా పాలకుర్తిలో గల పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్లను పూర్తి చేసేందుకు నిధులను కేటాయించి రైతాంగానికి సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న రిజర్వాయర్లను పూర్తి చేసేందుకు స్టేషన్ ఘనపూర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని అన్నారు.

- మాచర్ల సారయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, పాలకుర్తి

ఎస్సారెస్పీ సాగునీటి కాలువలు అస్తవ్యస్తం



డీబీఎం 60 పరిధిలో ఉన్న ఎస్సారెస్పీ కాలువలపై అధికారుల పర్యవేక్షణ లేక సాగునీటి కాలువలు అన్ని అస్తవ్యస్తంగా ఉన్నాయి. పటేల్ గూడెం నుండి కూసుమంచి వరకు తవ్విన కాలువలకు ఎక్కడ కూడా ఓటీలు, తూములు ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్లు దాటివేశారు. దీనిపై ప్రభుత్వం గానీ అధికారులు గానీ సరైన రివ్యూ చేయకుండా వచ్చిన నిధులు కనీసం 10 శాతం కాలువలకు ఖర్చు చేయలేదు. సుమారు 400 పైగా కుంటల చెరువులకు నీరు చేరాల్సి ఉండగా ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఈ నీరంతా వ ధాగా ఆకేరు పాలేరు వాగులోకి వెళ్లిపోయింది. వచ్చే బడ్జెట్లోనైనా ఈ కాలవల అభివద్ధి కోసం కాలువల నిధులు కేటాయించి రైతుల కష్టాలు తీర్చాలి. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెబుతున్న రైతులకు సాగునీటి కష్టాలు రాకుండా కాపాడే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యతారాహితంగా వ్యవహరించి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందే విధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

-గంట్ల గోవర్ధన్‌రెడ్డి, ఉత్తమ రైతు- మరిపెడ , మహబూబాద్ జిల్లా

ప్రజాధనం వృథా !



గవిచర్ల గ్రామంలోని పల్లె ప్రకృతి వనం గేట్లు ఊడిపోతున్న దృశ్యం



శాపురంలోని పల్లెప్రకృతి వనంలో ఎండిపోయిన చెట్లు

ప్రకతి వనాలకు పర్యవేక్షణ కరువు
- గాలికి వదిలేసిన మొక్కల సంరక్షణ
నరికివేతకు గురవుతున్న చెట్లు
ప్రకృతి వనాల గేట్లు సైతం ఊడిపోయే దుస్థితి
- నీళ్లు లేక ఎండిపోతున్న మొక్కలు

నవతెలంగాణ-సంగెం

పల్లెల్లో ప్రజాధనాన్ని వెచ్చించి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. ఇప్పుడు వాటి పరిస్థితి పర్యవేక్షణ కరువై నిర్వీర్యంగా మారాయి. గత ప్రభుత్వంలో పల్లె ప్రకతి వనాలను ప్రతిష్టాత్మకంగా ఊరికి ఒకటి చొప్పున నిర్మాణం చేపట్టారు. అందులో మొక్కలను పెంచి ఊరి ప్రజలకు ఉద్యానవనాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. అందుకోసం ప్రజాధనాన్ని వినియోగించారు.గ్రామాల్లో పల్లె ప్రకతి వనాల నిర్వహణ కరువై చెట్లు ఎండుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు స్పష్టంగా గోచరిస్తున్నది. తెలంగాణను హరిత తెలంగాణగా మార్చాలనే లక్ష్యంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికీ ఓ పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసి విరివిగా మొక్కలు నాటి వాటి నిర్వహణను గ్రామ పంచాయతీలకు అప్పజెప్పింది. దానికి భిన్నంగా మండల పరిధిలోని గ్రామాలలో పల్లె ప్రకృతి వనంలోని మొక్కలు సరైన సమయంలో నీరు అందించకపోవడంతో చెట్లు ఎండిపోతున్నాయి. కొన్నిచోట్ల పల్లె ప్రకృతి వనాలకు రక్షణ కోసం నిర్మించిన గేట్లు సైతం ఊడిపోయే దుస్థితిలో ఉన్నాయి. పల్లె ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి అప్పటి ప్రభుత్వం గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్‌తో పాటు ట్యాంకర్‌ను సమకూర్చింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనంలోని చెట్లను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

గవిచర్లలో చెట్లు నరికివేత...

గవిచర్ల గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో ఉన్న చెట్లను గ్రామపంచాయతీ సిబ్బంది నరికివేసి వాటిని కాల్చివేస్తున్నారు. ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి పెంచిన మొక్కలను నరికి వేయడం ఏమిటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా ఖర్చు పెట్టే ప్రతి పైసా ప్రజలదే అయినప్పుడు వాటిని కాపాడే బాధ్యత అధికారులది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం వల్ల ప్రజల తిరస్కరణకు గురి కావాల్సి ఉంటుంది.

విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం చెట్లు నరికి వేత

గవిచర్ల గ్రామంలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో కోనోకార్పస్ చెట్లను తప్ప వేరే చెట్లను నరకడం లేదని అన్నారు. కోనోకార్పస్ వల్ల పక్కనే ఉన్న మోడల్ స్కూల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం మీద ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో ఆ చెట్లను నరికి వేస్తున్నామన్నారు. మిగిలిన గ్రామాల్లో ఉన్న పల్లె ప్రకృతి వనాల సంరక్షణకై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేస్తామని తెలిపారు. వాటిని విస్మరించడం లేదన్నారు. అశ్రద్ధ వహించిన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

-ఎంపీడీఓ రవీందర్

'స్టేషన్‌ఘన్‌పూర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి రాక

సక్సెస్ కోసం 'కడియం' భారీ స్కెచ్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి సీఎం రేవంత్‌రెడ్డి రావడం వెనుక ఎమ్మెల్యే కడియం శ్రీహరి భారీ స్కెచ్ వున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుంది. 'కడియం' బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేలుగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ విషయంలో స్పీకర్ చర్యలు తీసుకోకుండా తాత్సారం చేస్తుండ డంతో సుప్రీంకోర్టును బిఆం్ఎస్ ఆశ్రయించడం తెలి సింది. ఈ క్రమంలో స్పీకర్ వ్యవ హారశైలిపై 'సుప్రీం' చేసి వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మె ల్యేలపై చర్యలు తీసుకునే అవకాశముందన్న చర్చ సర్వత్రా జరుగుతుంది. అదే జరిగితే 'స్టేషన్'లో ఉప ఎన్నికలు అనివార్య మయ్యే అవకాశం లేకపోలేదు. దీంతో నియోజకవర్గంలో తన పట్టును నిల బెట్టుకోవడమే కాకుండా ఉపఎన్నికలు వస్తే మళ్లీ గెలిచేలా 'కడియం' భారీ స్కెచ్‌ను రూపొందించినట్లు తెలుస్తుంది. ఇదే క్రమంలో ఈనెల 16వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డిని 'స్టేషన్'కు తీసుకువచ్చి ఇప్పటికే మంజూరైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయించి తనపై నియో జకవర్గ ప్రజలు పెట్టుకున్న ఆశలు నెరవేర్చానని బహిర్గతపరచడానికి సీఎం పర్యటనను పూర్తి స్థాయిలో వినియో గించుకోవడమే లక్ష్యంగా 'కడియం' వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతుంది.

ఏడాదిలోనే రూ.800 కోట్లు

ఎమ్మెల్యేగా గెలిచిన తొలి ఏడాదిలోనే రూ.800 కోట్ల నిధులను నియోజకవర్గానికి తీసుకువచ్చానని ప్రచారం చేసుకోవడానికే కాకుండా సీఎం సభలో నియోజకవర్గానికి మరిన్ని నిధులను మంజూరు చేయించుకొని సత్తా చాటి తనకు తిరుగులేదని నిరూపించుకోవడానికి 'కడియం' స్కెచ్ వేశారని ప్రచారం జరుగుతుంది. ఇదిలా వుంటే ఇప్పటికే 'కడియం' నియోజకవర్గంలోని అని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ మండలస్థాయి సమావేశాలను నిర్వహించి ఈ నెల 16న నిర్వహించే సీఎం బహిరంగ సభను సక్సెస్ చేయడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమాయత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త శ్రేణులను కలుపుకొని పార్టీని ముందుకు తీసుకుపోవడానికి 'కడియం' ప్రయత్నం చేస్తున్నట్లు నిర్వహిస్తున్న పార్టీ సమీక్షా సమావేశాలను బట్టి స్పష్టమవుతుంది.



రాజకీయంగా సత్తా చాటేనా..?

ఈ నెల 16వ తేదీన సీఎం పర్యటనతో 'కడియం' రాజకీయంగా సత్తా చాటేనా ? అన్న పొలిటికల్ చర్చ నియోజకవర్గవ్యాప్తంగా సాగు తుంది. 'స్టేషన్'లో తనకు తిరుగులేదని తన సత్తా చాటడానికి 'కడియం' ఈ సభను సక్సెస్ చేసి చూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన 'కడియం', వెనువెంటనే కాంగ్రెస్‌లో చేరి తన కుమార్తె డాక్టర్ కడియం కావ్యకు కాంగ్రెస్ పార్టీ ఎంపి టికెట్‌ను ఇప్పించుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో డాక్టర్ కడియం కావ్య భారీ మెజార్టీతో ఎంపిగా విజయం సాధించారు. కుమార్తె కోసం పార్టీ మారాడన్న ప్రచారంతో 'కడియం' రాజకీయానికి మచ్చ పడడంతో, దీన్ని పూర్తిస్థాయిలో తుడి చేసుకోవడానికి, 'స్టేషన్' ఎప్పటికీ నాదేనని చెప్పడానికి ఈనెల 16న సీఎం పర్యటనను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో 'కడియం' ఏ మేరకు విజయం సాధిస్తాడనేది రాజకీయ వర్గాల్లో చర్చ నీయాంశంగా మారింది.

'స్టేషన్'కు సీఎం వరాలు కురిపించేనా..?

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గానికి మరిన్ని వరాలు ప్రకటిస్తారన్న ప్రచారం జరుగుతుంది. తొలి ఏడాదిలోనే రూ.800 కోట్లను మంజూరు చేసిన సీఎంకు ఘనంగా స్వాగతం పలకడమే కాకుండా సభను సక్సెస్ చేసి సీఎం వరాలు ప్రకటించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది. సాగునీటికి సంబంధించి నియోజకవర్గంలో పలు పనులను మంజూరు చేయించుకునే అవకాశముందని తెలుస్తుంది. ధర్మసాగర్ మండలంలో ఇనుపరాతి గుట్టల్లో ఎకో టూరిజం ప్రాజెక్టును మంజూరు చేయించుకోవడానికి 'కడియం' ఇప్పటికే అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేయించి ప్రభుత్వానికి సమర్పించారు. దేవాదుల ప్రాజెక్టు నుండి సాగునీరును పలు మండలాలకు అందించడానికి సైతం ప్రాజెక్టు అధికారులతో పలు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ పనులకు సంబంధించి సైతం నిధులను మంజూరు చేయించుకునే అవకాశముంది.

ఏకశిల హైస్కూల్లో హోలీ సంబరాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రంగుల పండగ హోలీ వేడుకలను కేయూసీ రోడ్‌లోని ఏకశిల హైస్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పర్యావరణహిత హోలీ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూముందస్తుగా అందరికీ హోలీశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజా రెడ్డి , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రేపటి నుండి ఒంటిపూట బడులు

నవతెలంగాణ-పరకాల

తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు గుడ్న్యూస్ చెప్పింది. వేసవి కాలం నేపథ్యంలో ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నట్లు తెలిపింది. విద్యాసంవత్సరం ముగిసే వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు పని చేయనున్నాయి. పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో 1 గంట నుంచి సాయంత్రం 5 వరకు తరగతులు జరగనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందించి విద్యార్థులను ఇంటికి పంపనున్నారు. 2024- 25 విద్యా సంవత్సరంలో ఆఖరి రోజైన ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని పేర్కొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

నవతెలంగాణ-పరకాల



దళితబంధు సాధన సమితి కమిటీ సభ్యులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదని దళిత బంధుసాధన సమితి అధ్యక్షుడు ఏకు కార్తిక్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా దళితబంధు అమలు కోసం అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న క్రమంలో పోలీసులు పరకాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం గమనార్హం. అరెస్టులనుఉద్దేశించి కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న దళితబంధు నిధులు విడుదల అయ్యేవరకు, అంబేద్కర్ అభయహస్తం పథకం ప్రారంభించి ప్రతి దళిత బిడ్డకు రూ.12 లక్షలు అందించే వరకు పోరాటం నిరంతరం కొనసాగిస్తూనే ఉంటామన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు శనిగరపు నవీన్, కామారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ రాజయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

నవతెలంగాణ-ఆత్మకూరు



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆత్మకూర్ మాజీ సర్పంచ్ పర్వతగిరిరాజు అన్నారు. గ్రామాల్లోని ప్రజలు సహకరిస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. గురువారం మండల కేంద్రంలో పలుచోట్ల సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. అనంతరం రాజు మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి చొరవతోనే గ్రామాల్లో సీసీ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. పదవుల్లో ఉన్న లేకున్నా గ్రామ అభివృద్దే ముఖ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరిటీ, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాజా, మాజి వార్డ్ మెంబర్ కడబోయిన రవియాదవ్, పొదిల సదయ్య, జిల్లా నాయకులు మార్త కేదారి, వడ్డేపల్లి ప్రసాద్, గంగినేని సతీష్,కోలా రాంపాల్, తాళ్ల కిరణ్,నాగెల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తురక కాశోల్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు



ముస్లీవ తెగల్లో అత్యంత వెనుకబడి పేదరికంలో మగ్గుతున్న తురకకాశోళ్ల అభివృద్ధికై ప్రత్యేక నిధి కేటాయించాలని తుర్కకాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముస్లీం తెగల్లోని అత్యంత వెనుకబడిన తెగ తురక కాశోల్లు బండలు కొట్టడమే చేతివృత్తిగా నమ్ముకుని ఆర్థికంగా, విద్య, వైద్యం, రాజకీయ, సామాజిక న్యాయంఅందక లక్షల కుటుంబాలు దుర్భరమైన స్థితిలో జీవనం కొనసాగిస్తున్నారని వారి అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టిసారించి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రూ.1000 కోట్ల ప్రత్యేక నిధి కేటాయించి ఆర్థికసహాయం అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

వర్గీకరణకు ముందే నియామకాలు చేపట్టవద్దు

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ఎస్సీ వర్గీకరణ చేపట్టక ముందే ఉద్యోగ నియమకాలు ఇవ్వడం బాధాకరమని హనుమకొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. మండలంలోని ముల్కనూర్ అమరవీరుల స్థూపం వద్ద చేస్తున్న నిరసన దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాత ఉద్యోగ నియమాలు చేసినట్లయితే ఎస్సీనిరుద్యోగులకు కొంతవరకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల బిక్షపతి హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి మాడుగుల అశోక్ స్వామి చిరంజీవి పాల్గొనగా బీఆర్ఎస్ నాయకులు మండల శాఖ అధ్యక్షులు మండల సురేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరపు సదానందం తదితరులు సంఘీభావం తెలిపారు.

ధర్మసాగర్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనిఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేసిన తర్వాతనే ప్రభుత్వ ఉద్యోగ నియమకాలు ఫలితాలను విడుదల చేయాలని ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్‌రోడ్డు వద్ద ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండానే ఉద్యోగ ఫలితాలను విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఎండి.శంషుద్దీన్, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ గ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లక్క శ్రీనివాస్, బొడ్డు విప్లవ్ కుమార్, చిలుక రాజు, మాచర్ల బాబు, నక్క రమేష్, కుర్సపల్లి ప్రణయ్ మాదిగ, కుర్సపల్లి విజయ మాదిగ, కుర్సపెల్లి ప్రశాంత్ మాదిగ,వస్కుల ప్రభాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

దామెర : ఎస్సీ వర్గీకరణను వెంటనే చట్టబద్ధత కల్పించాలని దామెర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రవికుమార్ మాదిగ అన్నారు. దామెర మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రెండవ రోజు రిలే నిరాహార దీక్షను కొనసాగించారు. దామెర మాజీ సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మాదారపు రతన్ వారికి మద్దతుగా ప్రభుత్వం వెంటనే చట్టబద్ధత కల్పించాలని వారి న్యాయమైన కోరికలను నెరవేర్చాలని తమ సంఘీభావాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో దామెర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ మాదిగ, కొడకాండ్ల శ్రీను మాదిగ, సంఘాల భరత్ మాదిగ, జన్ను సాంబయ్య మాదిగ, ఈరెల్లి హరీష్ మాదిగ,నక్క రాజేందర్, దామెర రతన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్బారావు జయంతి

నవతెలంగాణ-సుబేదారి

కవి విమర్శకుడు, జాతీయవాది ఆర్ట్స్ కళాశాల మొట్టమొదటి ప్రిన్సిపాల్ ఆచార్య రాయప్రోలు సుబ్బారావు జయంతిని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి రాయప్రోలు సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధిపతి డాక్టర్ సదాశివ, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజు మాట్లాడుతూ భార్యాభర్తల ప్రేమనే కాకుండా తల్లి బిడ్డ ప్రేమను గొప్పగా చూపిస్తూ రచనలు చేసిన గొప్ప వ్యక్తి సుబ్బారావు అని వారన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ హరికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డీజీపీని కలిసిన ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా కొత్తగా ఏర్పాటు జరుతున్న కాలనీల కోసం నూతన పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని డీజీపీ డాక్టర్ జితేందర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల భద్రత దృష్ట్యా శాయంపేట , వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని,ట్రాఫిక్ ప్రజారవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రత్యేకచొరవ తీసుకోవాలని కోరారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో నూతన పోలీస్‌స్టేషన్ల ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకు సంబంధించి స్థానిక శాసన సభ్యుడిగా ప్రజా అవసరాల దష్ట్యా శాయంపేట, వడ్డేపల్లి పరిధిలో పోలీస్‌స్టేషన్, కెయూసి పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తన లేఖలో పేర్కొన్నారు.

జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలి : కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-నక్కలగుట్ట

హనుమకొండ జిల్లానుఇంటర్మీడియట్ , పదో తరగతి వార్షిక పరీక్షలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ హంటర్‌రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల(ధర్మసాగర్)ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలా రాస్తున్నారు, నీట్, ఎంసెట్ లకు దరఖాస్తు చేశారాఅని కలెక్టర్ జూనియర్ కళాశాల విద్యార్థినులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. 8వ, 9వ,10వ తరగతి గదులకు వెళ్లి విద్యార్థినీలతో వార్షిక పరీక్షల సన్నద్ధత గురించి కలెక్టర్ మాట్లాడారు. గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అందులో ఉన్న వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల గురించి అడిగి, ఎంసెట్, నీట్ పరీక్షల పుస్తకాలను కళాశాల విద్యార్థినులకు కలెక్టర్ అందజేశారు. వంటగది, స్టోర్ రూమ్ లను కలెక్టర్ తనిఖీ చేసి, విద్యార్థినులకు వండిన భోజనాన్నికూరలను పరిశీలించారు.

పరీక్షలు రాస్తున్న ఇంటర్మీడియట్ విద్యార్థినులతో పాటు వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థినులతో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు బాగా సన్నద్ధమై ఫలితాల్లో మంచి మార్కులు సాధించి రాష్ట్రంలో జిల్లా పేరును నిలపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో మాట్లాడి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యథాస్థానానికి పాఠశాల, కళాశాలను తరలించేందుకు అక్కడ కావాల్సిన వసతి సదుపాయల గురించి ప్రతిపాదనలు సమర్పిస్తే వాటిని మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

అనంతరం పదో తరగతి విద్యార్థినులకు కలెక్టర్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, ఇతర పరీక్ష సామాగ్రి అందజేశారు. పదో తరగతి హాల్ టికెట్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ట్రైనీ ఐపీఎస్ మనన్‌బట్

నవతెలంగాణ-దామెర



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ట్రైనీ ఐపీఎస్ అధికారి మనన్‌బట్ అన్నారు. దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్త్యాలపల్లిలో పోలీసులు కార్డెన్ అండ్‌సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులు ఇంటింటికి తిరిగి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రూ.17600లు విలువచేసే అక్రమమద్యం, ఎటువంటి వాహనపత్రాలులేని 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ మనన్‌బట్ మాట్లాడుతూ గ్రామాల్లో యువత పెడదారిన పడుతుందని భవిష్యత్తు అంతా యువతపైనే ఆధారపడి ఉందన్నారు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాలు మద్యానికి బానిస కాకుండా ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని వాటిపైన ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి ఏటీఎం కార్డుల పిన్ నెంబర్లు అడిగితే చెప్పవద్దన్నారు. ఫోన్‌లో వచ్చే లింకులను ఓపెన్ చేయడం ద్వారా డబ్బులు పోగొట్టుకునే అవకాశం ఉందని ఎటువంటి లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. రహదారి నిబంధనలో ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు.

ట్రాలీ ఆటోల్లో సరుకుల రవాణాకు మాత్రమే అనుమతులు ఉన్నాయని కూలీలు అందులో ప్రయాణించవద్దని సూచించారు. వాహనదారులందరూ వాహన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లు విధిగా కలిగి ఉండాలన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను ధరించాలన్నారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని గ్రామంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్య తలెత్తిన వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌గాని లేదా డయల్100కుగాని ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ సతీష్ బాబు, పరకాల రూరల్ సిఐ రంజిత్‌రావు, పరకాల సీఐ క్రాంతి కుమార్, ఆత్మకూరు సిఐ సంతోష్, దామెర ఎస్ఐ అశోక్, శాయంపేట ఎస్ఐ పరమేశ్వర్, ఎస్ఐ శివకృష్ణ, ప్రొబేషనరీ ఎస్ఐలు, 70 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభ విజయవంతం చేయండి : కడియం

నవతెలంగాణ-ధర్మసాగర్



ఈనెల 16న స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో ధర్మసాగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల నుండి సీఎం సభ జనసమీకరణపై గ్రామాల వారిగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాకున్న ఏకైక స్వార్థం నియోజకవర్గ అభివృద్ధేనన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ.800 కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చానని ఈ అభివృద్ధి పనులకు సీఎంతో శంకుస్థాపనలు చేయించి మరిన్నిఎక్కువ నిధులు మంజూరుతీసుకోవడం కోసమే లక్ష్యంగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలని కోరారు. ఈ నెల 16న స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీపీ రాజుగారి రఘు, రాజారపు యాదగిరి, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పిట్టల సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు మునియాల యాకోబు, పెసరు రమేష్, చాడ నరసింహారెడ్డి, కోనూరురాజు, పిఏసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్,నాయకులు, కార్యకర్తలుతోట నాగరాజు, రావుల వెంకటరెడ్డి, యామిని తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు తరలిరండి ...

వేలేరు : సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా జన సమీకరణ చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రం వేలేరులోని రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సమన్వయ్య కమిటీ మెంబర్లు, కార్యకర్తలతో ఈనెల 16న స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంగా సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు జన సమీకరణ కోసం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రతి గ్రామ ఇంచార్జ్ 150 మందికి తగ్గకుండా జన స మీకరణ చేసి మండలం నుండి అధికసంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రూ.800 కోట్ల నిధులతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు విజయపురి మల్లికార్జున్, గోదల రాజిరెడ్డి, బొజ్జ రవీందర్ యాదవ్, కేశిరెడ్డి సమ్మిరెడ్డి, బిల్లా యాదగిరి, లక్ష్మణ్ నాయక్, సద్దాం హుస్సేన్ తదితర మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమాల పేరుతో మోసం చేసే వారికి విమర్శించే అర్హత లేదు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఉద్యమాల పేరుతో ప్రజలను మోసం చేసిన మీరు కాంగ్రెస్‌ను, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శిస్తే సహించేది లేదని, పదేళ్లలో వరంగల్ లో మీరు చేసిన అభివృద్ధి, ఏడాదిన్నర పాలనలో మేము చేసిన అభివృద్ధి చర్చకు సిద్ధమా అని మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకటేశ్వర్లు సవాల్ విసిరారు. గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుస్,మాజీ కార్పొరేటర్ డిన్నా పత్రిక సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోగానీ, వరంగల్ జిల్లాలో చేసింది ఏమీ లేదని, ఉద్యమంపేరుతో ప్రజలను మోసం చేశారని, యువతను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేశారని అన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదన్నారు.పదేళ్ల మీపాలనలో చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పట్ల మీరు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.మీరు అధికారంలో ఉన్న పదేళ్లకాలంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ,ఇన్నర్ రింగ్ రోడ్డు,కాళోజీ కళాక్షేత్రం, నయీంనగర్ బ్రిడ్జి పనులను పట్టించుకున్న పాపాన పోలేదు అంటూ విమర్శించారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. మీరు పార్టీ విజయోత్సవ సభ పెట్టుకోవడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదని,పదేళ్లలో చేసిన పనులను కూడా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, వేముల శ్రీనివాస్ ,జక్కుల రవీందర్ ,నెక్కొండ కిషన్,తాడిశెట్టి విద్యాసాగర్, మంద రాకేష్, కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, సతీష్, వీరంగంటి రవీందర్, చీకటి ఆనంద్, దేవరకొండ సురేందర్ పాల్గొన్నారు.

19 లోపు రాజకీయ పార్టీలతో సమావేశాలు పూర్తి చేయాలి

నవతెలంగాణ-సుబేదారి



మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పి.ప్రావిణ్య పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రతీ ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలన్నారు.

యూనివర్సిటీకు అధిక నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌లో యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్ డిమాండ్ చేశారు. గురువారం యూనివర్సిటీ లో డాక్టర్ శ్రీధర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టబోయే 2025-26 బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో 20శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని, 12 యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ రూ.1700 కోట్లు కేటాయించాలని ప్రగతి పద్దు కింద మరో రూ.5వేలకోట్లు కేటాయించాలని, కేయూకు రూ.180 కోట్లు బ్లాక్ గ్రాండ్‌ఇవ్వాలని, ప్రగతిపద్దు కింద మరో రూ.500 కోట్లు కేటాయించాలని యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులరైజ్ చేసి పార్ట్ టైం అధ్యాపకుల్ని కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్చాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ దాసు, డాక్టర్ సదానందం, డాక్టర్ దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-పరకాల



పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె.వెంకటనారాయణ సేవలు చిర స్మరణీయమని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు కొనియాడారు. డాక్టర్ కె.వెంకటనారాయణ పదోన్నతిపై జేడీగా ఖమ్మం జిల్లాకు వెళుతున్న సందర్భంగా ఎంపిడిఓ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలోప్రత్యేక అధికారిగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. అనంతరం ఆయనను ఎంపిడీఓ, కార్యాలయ, ఈజిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువా, మెమెంటో, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సిహెచ్.శైలశ్రీ,ఏపీఓఇందిర, హాస్టల్‌వార్డెన్‌లు అమృతరావు, అందె రవి, పంచాయతీ కార్యదర్శులు వెంకటలక్ష్మణ్, సుమలత, రిజ్వానా, ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పనులు పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని ముల్కనూర్ బస్టాండ్ సమీపంలో కొంతకాలంగా రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయి. వెడల్పు పనులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విధానాలు, మురికి కాలువల నిర్మాణాలు, తొలగించే బిల్డింగ్‌లకు మార్కింగ్ పనులను అధికారులు గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రవీణ్‌కుమార్, ఆర్అండ్‌బి డీఈ కృష్ణా రెడ్డి, ఎల్కతుర్తి సీఐ రమేష్, ఎస్ఐ సాయిబాబు, ఏఈ లక్ష్మణ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ లతోపాటు గ్రామస్తులు ఉన్నారు.

ఘనంగా కవిత జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పీహెచ్‌సీలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో 20 మంది జా గృతి నాయకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు మహమ్మద్ పాషా, మారేపల్లి మోహన్, మాజీ సర్పంచ్ అరికెల్ల ప్రసాద్ , విజయ్, తిరుపతిరెడ్డి, విజేందర్, సుమన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీలు, టేబుల్స్ వితరణ

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని చౌళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు సీడ్ వర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ యాజమన్యం మాజీ సర్పంచ్ కంచ రవికుమార్ ఆధ్వర్యంలో బెంచ్‌లు, టేబుల్స్ అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వి .దుర్గాప్రసాద్ బృందం సీడ్ కంపెనీ యాజమాన్య బందం సీఈఓ వెంకట్రాం, ఆర్అండ్‌డి ప్రెసిడెంట్ రాజేందర్‌సింగ్ మహల్, ఎస్‌జి ప్రెసిడెంట్ గన్ శ్యామ్ చంద్ర సింగ్, బిల్డెన్ ఫర్ మెసేజ్, సత్యనారాయణ లకు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మోరే రాజు, ఏలాలాజీ , ఎ.మోహన్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకోవాలి

నవతెలంగాణ-వేలేరు



సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచన మేరకు వేలేరు ఎస్ఐ సురేష్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రధానంగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు,వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

శాస్త్రసాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మచ్చరాజిరెడ్డి అన్నారు. హనుమకొండలోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్లో ఇన్స్పైర్ వన్డే స్పేస్ అండ్ డిఫెన్స్ ఎక్స్ ప్రోగ్రాం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అంతరిక్ష, రక్షణ సాంకేతికతతో కీలక పాత్ర పోషిస్తూ రాబోయే పలు అంతరిక్ష ప్రయోగాల్లో ముందంజలో ఉండాలని ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులు డిఆర్డిఓ, ఇస్రో రక్షణ, పరిశోధన అభివృద్ధి సంస్థలు రూపొందించిన మిస్సైల్స్, రాకెట్స్, లాంచర్స్, శాటిలైట్ ఉపగ్రహాలైన స్టార్, బ్రహ్మోస్, ఎస్ఎజి, ఎస్ ఎల్వి-3, ఏఎస్ ఎల్‌వీల గురించి వివరించారు. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికతను, నైపుణ్యాలను వెలికితీయడం కోసం ఈ ప్రయోగాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అరుణరాజిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో 16వ రోజు పండుగ



నవతెలంగాణ-కాళేశ్వరం

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో 16వ పండుగ గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయం ఆవరణలో ముక్తేశ్వర సుభానంద దేవి కళ్యాణం ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి ముగిసిన అనంతరం 16వ రోజు నిర్వహించే ప్రత్యేక కల్యాణంను 16వ పండగగా పిలుస్తారు. ఈ కళ్యాణంకు ఆలయ అర్చకులు ప్రత్యేక వేదమంత్రాలు నడుమ కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు అంతరాయం లేకుండా పనులు పూర్తి చేయాలి

ఎన్పీడీసీఎల్ ప్రాజెక్ట్స్ సీఈ భీకం సింగ్



నవతెలంగాణ- ములుగు

రాబోవు వేసవికి విద్యుత్తు అంతరాయం లేకుండా పనులు పూర్తి చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరాయే లక్ష్యంగా విద్యుత్ అధికారులు పనిచేయాలని అన్ని మండలాల విద్యుత్ శాఖ అధికారులను ఎన్పీడీసీఎల్ ప్రాజెక్ట్స్ సీఈ భీకం సింగ్ ఆదేశించారు. గురువారం ములుగు విద్యుత్తు డివిజన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఓవర్ లోడ్ నియంత్రికలను, ఓవర్ లోడు విద్యుత్తు లైన్లను గుర్తించి మార్చడానికి తగిన ప్రణాళిక సిద్ధం చేసుకొని పనులు పూర్తి చేయాలని అన్నారు. రాబోవు వేసవికి విద్యుత్తు అంతరాయం లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే మిషన్ భగీరథ, అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు, ముఖ్యమైన ప్రభుత్వ సంస్థలకు విద్యుత్తు అంతరాయం కలగుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో 10 మండలాలు ఏడీఇ, ఏఈలు, ట్రాన్స్‌ఫార్మ్స్ డీఈ సదానందం, ఆపరేషన్ ములుగు డీఈ పులసం నాగేశ్వర్రావు పాల్గొన్నారు.

సరస్వతీపుష్కరాల పనుల్లో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-కాళేశ్వరం

సరస్వతీపుష్కరాల పనుల్లో వేగం పెంచాలి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. గురువారం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పుష్కరాల సందర్భంగా చేపడుతున్న పనులపై పంచాయతీరాజ్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, దేవస్థానం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 25 వరకు పుష్కరాల అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం తగదని, వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఘాట్లు, రోడ్లు, శానిటేషన్, తాగునీటి సదుపాయాల పనులను గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పనుల పురోగతిపై ప్రతి వారం సమీక్షించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల నిర్వహణలో సంబంధితశాఖల సమన్వయం ముఖ్యమని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం విఐపీ ఘాటును సందర్శించి వీవీఐపీ ఘాట్ నుంచి స్నాన ఘట్టాల వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం, సరస్వతి తల్లి విగ్రహ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ వాచ్ టవర్ ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలు గుర్తించి నివేదిక అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్, డీపీఓ నారాయణరావు, విద్యుత్‌శాఖ డీఈ రామిరెడ్డి, దేవస్థానం ఈవో మహేష్, ఆర్కి టెక్చర్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ బదులుగా యూడీఐడీ కార్డులు

- అదనపు కలెక్టర్ సంపత్‌రావు
- మీసేవలో కొత్తగా ఇన్సూరెన్స్, కొరియర్ సర్వీసులు
- ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్



నవతెలంగాణ-ములుగు

ఇక నుండి సదరం సర్టిఫికెట్ బదులుగా యుడిఐడి కార్డులు అందజేస్తున్నామని, మీసేవా నిర్వాహకులందరూ యుడిఐడి అప్లికేషన్‌పై అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్‌రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యుడిఐడి పోర్టల్, మీసేవ, ఆధార్ సాంకేతిక సమస్యలపై ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించా చి అదనపు కలెక్టర్ మాట్లాడారు. దేశంలో ఎక్కడైనా ఈ కార్డు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా అప్లికేషన్ చేయాలని, త్వరలోనే డిజబులిటీ స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి స్లాట్ తేదీలను తెలియజేస్తామని తెలి పారు. మీసేవా నిర్వాహలకు యుడిఐడి ఆన్లైన్ అప్లికేషన్ నమోదు గురించి ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శిక్షణ ఇచ్చారు. ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ త్వరలోనే మీసేవలో కొత్తగా ఇన్సూరెన్స్, కొరియర్ సర్వీసులు, బ్యాంక్ ఆధారిత కస్టమర్ సర్వీస్‌లను పొందుపరచనున్నామని తెలిపారు. కొత్త సర్వీసులపై అవగాహన కల్పించారు. కొంతమంది మీసేవ నిర్వాహకులు ఫిక్స్ రేటు కంటే ఎక్కువ రుసు ము వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి మీసేవ సెంటర్లో మీసేవ సర్వీసుల ధరల పట్టిక కలర్స్, తగిన ఫ్లెక్సీలు మీ సేవలో, పవర్ బ్యాకప్, కుర్చీలు, పరిష్కారం కాల్ సెంటర్ 1100, ఈడియం, తహ సిల్దార్ మొబైల్ నెంబర్ తప్పకుండా డిస్ప్లేలో పెట్టా లని తెలిపారు. ఆధార్ సెంటర్‌ను తప్పకుండా గవర్నమెంట్ ప్రిమిసెస్ లోనే నడపాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రాంతీయ వైద్యశాల సూపరిం టెండెంట్ డాక్టర్ జగదీష్, డిపిఎం పెన్షన్స్ రేవతి, టిజిటిఎస్ మేనేజర్ విజయ్, టీజీ ఆన్లైన్ మేనేజర్ రాకేష్, 9మండలాల మీసేవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ వినియోగదారుల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో గురువారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్‌సింగ్ ఠాగూర్ హాజరై మాట్లాడారు. ఈ సంవత్సరం "స్థిరమైన జీవన శైలికి ఒక సరైన పరివర్తన" అనే అంశాన్ని ఎంపిక చేసి అవగాహన చైతన్య కార్యక్రమాలు వారం రోజుల వరకు నిర్వహిస్తామన్నారు. ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ, రాబోయే తరాలకు సరైన వాతావరణాన్ని కల్పించడం అందరి బాధ్యత అన్నారు. అనారోగ్యాన్ని కలిగించే కల్తీ, నకిలీ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు, భూపాలపల్లి వినియోగదారుల మండలి అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ కృష్ణ, ఉపాధ్యాయులు యాదగిరి, రాజు, జగన్‌రెడ్డి, రాధిక, కవిత, పావని, సింధూర, తదితరులు పాల్గొన్నారు.



'ఎంజీఎం'లో ముందస్తు హోలీ సంబురాలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం హైస్కూల్‌లో గురువారం హోలీ సంబరాలను ముందస్తుగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోలీకి ముందు రోజు కాముని దహనం పేరుతో చలిమంటలు వేయడం ఆనవాయితీ అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు



నేషనల్ గేమ్స్‌కి నైన్‌పాక విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-చిట్యాల

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ గేమ్స్‌కి చిట్యాల మండలంలోని నైన్ పాక విద్యార్థి ఎంపిక కావడం పట్ల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి అభినందించారు. ఈనెల 14 నుండి 17 తేదీలో కర్ణాటకలోని బెంగళూరు యూనివర్సిటీలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతమైన నైన్‌పాక గ్రామం నుండి విద్యార్థి క్రీడాకారుడు ఎం మోహన్ నేషనల్ గేమ్‌కు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. మోహన్ ప్రతిభ కనబర్చి ఉత్తమస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఎస్సికాలనిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రాధానోపాధ్యాయుడు సదానందం తెలిపారు. విద్యార్థుల్లో ఉపాధ్యాయ వృత్తి పట్ల అవగాహన, విద్యా భోదన, విద్యార్థులను క్రమశిక్షణ ఉంచడంలో అన్ని విషయాల పట్ల అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ



నవతెలంగాణ - ములుగు

విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, ఈ శాసనసభ సమావేశాలలో ప్రస్తావించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతున్నదని, ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలు, గురుకుల, కేజీబీవీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచామని ప్రకటించిన అవి అమలు కావడం లేదన్నారు. గత సంవత్సరకాలం నుంచి హస్టల్స్ మెస్ బిల్లులు కూడా పెండింగ్ ఉన్నాయని అన్నారు. గత ఆరు సవత్సరాల నుండి వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయలేదన్నారు. హాస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు, యూనివర్సిటీలకు చాలీచాలని నిధులతో కనీస మౌళిక వసతులు లేవన్నారు. ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం 30శాతం నిధులు బడ్జెట్‌లో కేటాయించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించి పెంచిన మెస్ ఛార్జీలు తక్షణమే అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనం ఛార్జీలను పెంచాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోకిల బాలు, నాయకులు యుగెందర్, భరత్, నరేష్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను అదనపు కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - ములుగు

కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఉన్న ఈవీఎం గోదాములను గురువారం రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివిప్యాట్ గోడౌన్‌లను తనిఖీ చేస్తున్నామని, ఎన్నికల సంఘానికి సమగ్ర నివేదికను పంపిస్తున్నామని తెలిపారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవీఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవీఎం గదులను, అక్కడ భద్రత ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయభాస్కర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

యువత మత్తు బానిస కావొద్దు

ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్



నవతెలంగాణ-వాజేడు

గంజాయి, గుట్కా, గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశతో ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. గురువారం వాజేడు మండల మొరుమూరు గ్రామంలో వాజేడు ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వ ర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. మావోయిస్టులకు ఎవరు సహకరించొద్దని, వారి గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు అందించాలని అన్నారు. గ్రామాల్లో బాల్యవివాహాలు చేయొద్దని, పిల్లలు చదువులపై తల్లిదం డ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, భద్రతా బలగాలు పాల్గొన్నాయి.

యువకులపైనే భారతదేశ భవిష్యత్...

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్,
- జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి,
- జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భారతదేశ భవిష్యత్తు యువకులపై ఆధారపడి ఉందని యువతలో దాగి ఉన్న నైపుణ్యాల యు వజన ఉత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయ ని జిల్లా విద్యాశాఖ అధికారి ఏం రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి తెలిపారు. గురువారం భూపాలపల్లి పట్ట ణంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో వరంగల్ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ ఎలుగురి హరికృష్ణ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువ జన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ రాజేందర్ మాట్లాడుతూ... ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించా రు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న పోటీలలో పాల్గొని యువత విజ్ఞానాన్ని పెం పొందించుకోవాలని అన్నారు. అనంతరం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ రైటర్స్, యంగ్ ఆర్టిస్ట్, ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, సాంస్కృతిక జానపద నృత్యం, సైన్స్ ఎగ్జిబిషన్ పో టీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్, కళాశాల లెక్చరర్స్, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

ప్రత్యేకాధికారి సిద్ధార్థరెడ్డి



నవతెలంగాణ-మంగపేట

ఈ వేసవికాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు నీటి ఎద్దడి సమస్య తలెత్త కుండా సంబంధిత అధికారులు పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సిద్ధార్థ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో బద్రు అధ్యక్షతన పలు శాఖల అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉందని తెలిస్తే తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు, వ్యవసాయ కూలీలకు పాఠశాల విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తోట రవీందర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ యాకయ్య, ఎంపీఓ మమత, ఎంఈఓ మేనక, మండల వ్యవసాయ శాఖ అధికారి చేరాలు, వైద్యాధికారులు, పలువులు ప్రధానోపాధ్యాయులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు ప్రకటించాలి

- ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ)

నవతెలంగాణ - ములుగు

ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18000 ఫిక్స్ వేతనం ప్రకటించాలని ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీఐటీయూఆఫీసులో కవిత అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఏఎన్సీ టార్గెట్‌లో ఆశాలను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారని, ఏఎన్సి టార్గెట్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఏఎస్ఎం కోర్సు పూర్తి చేసిన ఆశా లకు ఏఎన్ఎం పోస్టుల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆశా కుటుంబ సభ్యులందరికీ హెల్త్ కార్డు జారీ చేయాలన్నారు. ప్రమాద బీమా మట్టి ఖర్చులకోసం నిధులు కేటాయించాలని అన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్ ఆరు నెలల పిఆర్సి బకాయిలు విడుదల చేయాలన్నారు. వివిధ సర్వేలకు ఇవ్వాలిసిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని అన్నారు. అర్హులైన ఇల్లు లేని ఆశా లకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. టీబీ కప్స్ ఆశాలతో తెప్పించ కూడదని హెల్త్ కమిషనర్ ఆదేశించిన కూడ వైద్య సిబ్బంది ఆశా లను కప్స్ తేవాలని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే మరో 106 రోజుల సమ్మె తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు నీలాదేవి, చుంచు మంజుల, మాధవి, శ్రావ్య రమాదేవి, సుధారాణి, శోభ, కవిత. ఆదిలక్ష్మి, మరియమ్మతోపాటు 30 మంది ఆశా కార్మికులు పాల్గొన్నారు.

గ్రౌండ్ వాటర్ పథకం ద్వారా సన్న కారు రైతులకు బోర్‌వెల్స్

- మండల ప్రత్యేక అధికారి బి జయరాజు



నవతెలంగాణ-గోవిందరావుపేట

గ్రౌండ్ వాటర్ పథకం ద్వారా చిన్న, సన్న కారు ఏజెన్సీ గిరిజన రైతులకు వారి భూములలో బోరువెల్స్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి విజయరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయ సమావేశంలో జయరాజు పాల్గొని మాట్లాడారు. గ్రౌండ్ వాటర్ పథకం ద్వారా ఏజెన్సీ/నాన్ - ఏజెన్సీ గిరిజనులకు 2 రెండు ఎకరాలు ఆపైన పట్టా కల్గిన రైతులు ఆధార్ కార్డు, పట్టా జిరాక్స్, ఉపాధి జాబ్ కార్డు, రేషన్ కార్డు ఆధారాలు కల్గి ఉన్న రైతులకు బోర్ వెల్స్ సౌకర్యం సర్వే జరిపి మంజూరు చేస్తారని చెప్పారు. ఏజెన్సీలో పిసా గ్రామ సభ, నాన్ - ఏజెన్సీలో జనరల్ గ్రామ సభలు ఈనెల 20 వరకు నిర్వహించి తీర్మానం కాపీలను 22 వరకు ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ వసతిగృహాలలో, పాఠశాలలో గుత్తి కోయిల గుంపులలో ఉపాధి హామీ పనుల జరుగుతున్న ప్రాంతాలలో తాగునీరు సరఫరా సక్రమంగా జరగాలని సూచించారు. ఎంపిడిఓ జవహర్ రెడ్డి మాట్లాడుతూ తాగునీరు సమస్య లేకుండా చూడాలన్నారు. ఎండల దృష్ట్యా మండల ప్రజలు ఉదయం 11:30గంటల వరకు పనులు ముగించుకొని ఇండ్ల వద్దనే ఉండాలని సూచించారు. తాసిల్దార్ సృజన్‌కుమార్, ఎంపీఓ శరత్‌బాబు, మెడికల్ ఆఫీసర్ మధు, ఏపీవో ప్రసూన, ఎంఈఓ దివాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి చందన, హాస్టల్ వసతి గృహాల వార్డెన్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఈసీ టీఏలు, ఎఫ్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి నూతన తాసిల్దార్‌గా జే సురేష్‌బాబు



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నూతన తాసిల్దారుగా జే సురేష్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. అలాగే ప్రజల సమస్యలు ఉంటే నేరుగా వచ్చి పని చేయించుకోవాలన్నారు. రెవెన్యూ పరమైన సమస్యలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ గిరిబాబు వెంకటాపూర్ మండలానికి బదిలీ అయ్యారు.

సురేష్ బాబుకు ఘన సన్మానం



మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జే సురేష్ బాబు ను తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. రైతుల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎమ్మార్ఐ సాంబయ్య, రాజు, సీనియర్ అసిస్టెంట్ నాగేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ స్వామి, నాగరాజు, వినోద్, ప్రవీణ్, నాగేష్ రికార్డు అసిస్టెంట్లు సాంబశివ, రాజు, భవని అటెండర్ బిక్షపతి, చందు బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగులకు ఊరట

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతా క్రాంతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వ రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగ యువతతో ఊరట కనిపిస్తుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతా క్రాంతి అన్నారు. నిరుద్యోగ యువత ఉపాధి కోసం రూ.6 వేల కోట్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి రూ.3 లక్షల చొప్పున 5లక్షలమంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి అందేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందిస్తున్న సందర్భంగా గురువారం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ మార్చి 15 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తూ అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారన్నారు. ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ఐఎన్‌టియుసి ములుగు జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావ్, జంపాల ప్రభాకర్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తేళ్ల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, పార్టీ నాయకులు పులిగుజ్జు వెంకన్న, సాయిబాబు,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండేం శ్రీకాంత్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోరాం రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర



నవతెలంగాణ - ములుగు

హెూళీ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురు వారం జిల్లా ప్రజలకు హెూలీ వేడుక శుభాకాంక్షలు తెలిపారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూలీ వేడుక ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూలీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

ఆదర్శ పాఠశాలకు తాగునీరందించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవకుమార్

నవతెలంగాణ-జనగామ/స్టేషన్‌ఘన్‌పూర్



రఘునాథ్ పల్లి మండలం వెల్ది గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థుల తాగునీరు సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవకుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్లో జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో వాటర్ ప్యూరిఫై రిపేరు వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇంతవరకు రిపేరు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి వాటర్ ప్యూరిఫై రిపేరు చేయించి విద్యార్థులకు పరిశుభ్రత కలిగిన త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు తాగునీరు లేక బోర్ వాటర్ తాగుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవికాలంలో త్రాగునీరు లేకపోవడం వల్ల విద్యార్థులు గొంతులు ఆరిపోయి చదువుకోవడానికి తగిన శక్తి లేక అస్వస్థకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. తక్షణమే మంచినీటి సమస్యతో పాటు పాఠశాలలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత గల భోజనం అందించాలన్నారు. అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారులు మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలలను సందర్శించి నెలకొన్న సమస్యలను, హాస్టల్ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాసకర్ల మనిత్ రాజ్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హోలీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-లింగాలఘణపురం

ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా హెూలీ వేడుకలను జరుపుకోవాలని రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ హోలీ వేడుకల్లో సంప్రదాయ రంగులు వాడాలన్నారు. యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించవద్దన్నారు. రూరల్ పరిధిలోని రఘునాథపల్లి, లింగాల ఘనపురం, చిల్పూర్ మండలం ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

త్వరలోనే 3ఎల్ కెనాల్‌కు నీటి విడుదల

- 'నవతెలంగాణ' కథనానికి అపూర్వ స్పందన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం కలెక్టర్ స్పందించి తక్షణమే సంబధిత అధికారులను ఆదేశించగా 3ఎల్ కెనాల్‌ను ఇరిగేషన్ ఏఈ సాయి తేజస్వి, మండల వ్యవసాయ అధికారి చంద్రకుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడారు. మండలంలోని ఇప్పగూడెంలో 3ఎల్ కెనాల్ ద్వారా పంటలకు సాగునీరు అందడం లేదని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. 'నవతెలంగాణ' దినపత్రికలో 'అన్నదాత అరిగోస' అనే శీర్షికన బుధవారం ప్రత్యేక కథనం వెలువడింది. ఈమేరకు స్పందించిన అధికార యంత్రాంగం స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్‌కి నీటిమట్టం ఐదారురోజుల్లో పెరుగుదల కాగానే, వెంటనే 3ఎల్ కెనాల్‌కు నీటిని విడుదల చేస్తామని అధికారులు రైతులకు తెలిపారు. నష్టపోయిన పంట వివరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని రైతులు కోరినట్లు అధికారులు పేర్కొన్నారు.

తీవ్ర సంక్షోభంలో వ్యవసాయ రంగం

- సాగునీరు అందక ఎండుతున్న పంట పొలాలు
- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో కెనాల్ కాలువను, ఎండిన వరి పంటపొలాలను పరిశీలించడం జరిగింది. మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లలో ఒక్కఎకరం కూడా ఎండలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రైతులకు పంట పొలాలకు నీరంధక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ లో నీరు ఉండి కెనాల్‌కాలువలకు, నీరుపంపిణీ చేయక స్థానికఎమ్మెల్యే రైతులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే కెనాల్ కాల్వకు నీరు అందించి రైతు పంట పొలాలు ఎండిపోకుండా చూడాలని అన్నారు. అనంతరం రోడ్డుపై కేటాయించి, నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పసునూరి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు కరుణాకర్, కష్ణమూర్తి, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎడ్ల రాజు, ధనుంజయ్, నరేష్, నాయకులు పాల్గొన్నారు.

తల్లి పాడే మోసిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మాజీ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తల్లి సత్తమ్మ ఈరోజు ఉదయం మరణించడంతో ఆ పార్టీకి చెందిన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. సత్తమ్మ అంతక్రియలు సిద్దిపేట జిల్లా మద్దూరు మండలము దూల్మిట్ట మండలంలో నర్సాయాపేట స్వగ్రామంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు క్రాంతి, జిల్లామహిళా బడికె ఇందిర, రాష్ట్ర కార్యదర్శి వంగాల కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజ్ గౌడ్, పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరిని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు


స్టేషన్‌ఘన్‌పూర్ : డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తల్లి సత్తమ్మ మరణించగా గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర తనయుడు కాంగ్రెస్ యువ నాయకులు సింగపురం ఇమ్మాన్యేల్ రాజ్ నియోజక వర్గ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కొమ్మూరి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు బాలరాజు, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ సింగపురం నాగయ్య, ఎంపీటీసీల మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్, జిల్లా కార్యదర్శి వడ్లూరి మౌనిక, మండల కార్యదర్శి నారగోని పద్మ, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్స్ మణి, పవన్, ఉప్పరి గణేష్, చేపూరి రాజశేఖర్, సింగపురం ప్రత్యూష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సత్తెమ్మ అంతిమయాత్రలో ఝాన్సీరెడ్డి

పాలకుర్తి : జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కి మాతృవియోగం కలగడంతో గురువారం సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నరసాయపల్లిలో జరిగిన సత్తమ్మ అంతిమయాత్రలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పాల్గొన్నారు. సత్తమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డిని పరామర్శించారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సత్తమ్మ మృతి బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



తెలంగాణ జాగృతి అధినేత్రి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం జాగతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, నియోజకవర్గ కేంద్రంలో అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పసునూరి మురళీ, కో కన్వీనర్ కావేరి వినయ్, జిల్లా విద్యార్థి విభాగం నాయకులు ఎడ్ల దుర్గాప్రసాద్, నాయకులు గుర్రం శ్రీనాథ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో స్పీకర్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రవర్తనను ఖండిస్తూ వారిపై చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం అసెంబ్లీ ఆవరణలో మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఆదర్శంగా ఉండాల్సిన సీనియర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నైతిక విలువలను గాలికి వదిలి పాఠశాలల విద్యార్థుల ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ పనితీరుపై రాష్ట్ర గవర్నర్ అభినందిస్తూ ప్రసంగిస్తుండగా జీర్ణించుకోలేని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గగ్గోలు పెట్టారని విమర్శించారు. సభాపతినే అవమానించే విధంగా ప్రవర్తించడానికి తెలంగాణ సమాజం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను చీదరించుకుంటుందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలను విస్మరించడంతోపాటు రాష్ట్రాన్ని అప్పుల గొప్పగా చేసిందని విమర్శించారు. 16 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే జీర్ణిం చుకోలేక బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడానికి ఖండించారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని సభాపతిని, దళితులను గౌరవించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

కమిట్మెంట్‌కు నిర్వచనమే 'కడియం శ్రీహరి'



- స్టేషన్‌ఘన్‌పూర్‌కు రూ.800కోట్లు మంజూరు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నియోజకవర్గ అభివృద్ధిపై కడియం ప్రత్యేక దృష్టి
- ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడమే ఎజెండా...
- 16న నియోజకవర్గానికి సీఎం రేవంత్‌రెడ్డి రాక
- సభ విజయవంతంకు కలసికట్టుగా నడుద్దాం
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఆయనకు రాజకీయ ఎదుగుదలకు అవకాశమిచ్చింది... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు. రాజకీయ రంగంలో తనదైన శైలితో ఉమ్మడి రాష్ట్రంలో పలు శాఖలో మంత్రిగా అపార అనుభవం కలిగిన నాయకులు కడియం. మాట ఇస్తే తప్పని నైజం తనదని ప్రజల్లో నమ్మకం. ఆ నమ్మకాన్ని వమ్ము చేయొద్దని నాటి నుంచి నేటి వరకు ప్రజల మనిషిగా, నియోజకవర్గ అభివద్ధి ప్రధాతగా, దేవాదుల సృష్టికర్తగా, నియోజకవర్గ అస్తిత్వంపై పూర్తిస్థాయిలో పట్టు కలిగిన క్రమశిక్షణ గల నాయకుడిగా నియోజకవర్గం అభివద్ధిలో ఉంచడమే లక్ష్యంగా తనదైన శైలిలో మార్క్ చూపుతున్నారు. ఆయనే స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఈ తరుణంలో ఈనెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి రాబోతున్నారు.అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.800కోట్ల అభివృద్ధి పనులకు సీఎం చేతులమీదుగా శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగం ఉంటుంది. కాగా కడియం గతంలో విద్యాశాఖమంత్రిగా నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాల తేలేదన్న నెపంఉండగా రూ.30కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణానికి మంజూరులో కడియం పాత్ర ఎనలేనిది. నిర్మాణం చేపట్టే ముందుగానే 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే స్పష్టతనిచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గడిచిన 15ఏండ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం వెనుకబాటుకు గురైందని, ప్రజల ఆకాంక్షమేరకు పార్టీకి విధేయులుగా కడియం ఉంటున్నారు. స్టేషన్‌ఘనపూర్ అభివృద్ధి పథంలో నడిపించడమే తన ఎజెండాగా ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గానికి ఉమ్మడి జిల్లాలోని అత్యధికంగా నిధులు తెచ్చిన ఘనత కూడా ఆయనదే. కడియం అంటేనే కమిట్మెంట్ గల నాయకుడని భావించిన ప్రజలు ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించారు. ఆమేరకు కడియం ముందుకు సాగుతుండడం విశేషం.

'స్టేషన్' సమగ్రాభివృద్ధి ఇలా...

అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని సౌకర్యాలతో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించి, ఒక్కోదానికి రూ.200 కోట్లు కేటాయించింది. జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా స్కూల్ మంజూరైంది. నియోజకవర్గంలోని జఫర్‌ఘడ్ మండలం కోనాయిచలం గ్రామ శివారు 161 సర్వే నెంబర్‌లో 25 ఎకరాలకు పైగా ప్రభుత్వ స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్‌స్కూలు నిర్మించనున్నారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వంద పడకల ఆసుపత్రి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు మంజూరైంది. దీంతో ఈ ప్రాంతప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కడియం మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సమయంలో ఆర్టీసీకి స్థలం కావాలని కోరడంతో నాడు తన సొంత ఖర్చులతో సుమారు నాలుగు ఎకరాల భూమిని, సర్వే నెంబర్ 760/1లో కొనుగోలు చేసి అప్పగించారు. ప్రస్తుతం 100 పడకల ఆసుపత్రి ప్రభుత్వం మంజూరీతో, ఆ స్థలం అణువుగా ఉంటుందని, ఆర్టీసీ సంస్థ కూడా వినియోగంలోకి తేకపోవడంతో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో, వంద పడకల ఆసుపత్రికి ఇదేస్థలాన్ని కేటాయించడంలో ఎంతో శ్రమఉంది. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రికి రూ.45కోట్లు మంజూరు చేసింది. ప్రజాపాలన సౌలభ్యం కోసం అధికారుల కార్యాల యాలు ఒకే సముదాయంగా ఉండాలని సదుద్దేశంతో, నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలు కొంతవరకు అసౌకర్యంగా ఉన్న కారణంగా ప్రత్యేకంగా ఎమ్మెల్యే కడియం ప్రత్యేక ద ష్టి సారించి రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పండించే ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తామని సంకల్పంతో నియోజకవర్గంలోని చివరిఆయకట్టు వరకుసాగునీరు అందించాలనేది సదుద్దేశం. ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ ఆర్ఎస్ ప్రధాన కాలువ సిసి లైనింగ్ నిర్మాణం ఏర్పాటు కోసం రూ.148.76 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత కడియంకు మాత్రమే దక్కుతుంది. జాతీయ ప్రధాన రహదారి నుంచి తాటికొండ, జిట్టేగూడెం గ్రామాల మీదుగా మల్లన్న గండి వరకు కాకుండా, తరిగొప్పుల వరకు రూ.15కోట్లతో రోడ్డునిర్మాణం చేపట్టనున్నారు. రూ.50కోట్లతో కమ్యూనిటీ హాల్, గ్రామపంచాయతీ భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, డీఈఈ కార్యాలయం, బంజారా భవన్, శంకుస్థాపనలు చేయనున్నారు.

అభివృద్ధి దిశగా....

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తపనతో, ప్రతిపక్షాల మాటలు పట్టించుకోకుండా ఎక్కువగా నిధులు తీసుకొస్తున్నారు. ప్రతీ గ్రామంలో సిసి రోడ్లు, గ్రామపంచాయతీ, కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం అదనంగా రూ.10 కోట్లు, గిరిజన బంజారా భవన్ రూ.20కోట్లు, డీఈఈ కార్యాలయం, సబ్ స్టేషన్ల శంకుస్థాపనలు సీఎం రేవంత్ రెడ్డి, శాఖల మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిచేసే దిశగా ముందుకు సాగుతున్నారు.

సీఎం సభను విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘనపూర్‌కు వరాలజల్లు కురిపించి, ఈ ప్రాంతానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలుకుదాం. ఎన్నడూ లేని విధంగా సీఎం సభను విజయవంతం అందరూ సహకరించాలి. ఈనెల 16న సీఎం నియోజకవర్గంలో శివునిపల్లిలో పాలకుర్తిరోడ్డులో గల మైదానంలో భారీ బహిరంగ సభ, నియోజక వర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సహకారం అందిస్తున్నారు. 14శాఖల్లో 25పనులకు గానూ శంకుస్థాపనలు సీఎం చేతులమీదుగా శ్రీకారం చేయబోతున్నాం. 50వేల జనసమీకరణకు ఏర్పాట్లకు పకడ్బందీగా అధికారులు, పార్టీ శ్రేణులు పనిచేస్తున్నారు. అందరం కలిసికట్టుగా సభను విజయవంతం చేద్దాం. భారీగా ప్రజలు తరలిరావాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- అధికారులందరు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులను నిర్వర్తించాలి
- జనగామ కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16న ఘన్‌పూర్ (స్టేషన్)లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వివిధశాఖల అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొనే వీవీఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలని, సీఎం జిల్లాకు చేరుకున్న నాటి నుంచి తిరిగి వెళ్లే వరకు ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరెవరికి ఏయే బాధ్యతలు అప్పగించారో వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. హెలీప్యాడ్ వద్ద అగ్నిమాపక యంత్రంతో సిబ్బంది, బ్యారికేడింగ్, అంబులెన్స్, ఆక్సిజన్ సిలిండర్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, స్టేజ్, పోడియమ్స్, షెల్ఫీ, పార్కింగ్ వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు.



బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దష్ట్యా తాగునీటి వసతి, మూత్రశాలలు, మజ్జిగ ప్యాకెట్‌లు, అలాగే ప్రతికంపార్ట్మెంట్ లలో ఇద్దరు ఏఎన్ఎంలను నియమించాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలను అందుబాటులో ఉంచాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు పర్యవేక్షిస్తూ పూర్తిచేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్ర షా, డిప్యూటీ జెడ్పీసీఈవో సరిత, డీపీఓస్వరూప, డీఆర్డీఏ వసంత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు బెలిదే వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఈనెల 16న స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గ కేంద్రంలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బెలిదే వెంకన్న పిలుపునిచ్చారు. సీఎం సభకు జన సమీకరణ సన్నాహక సమావేశంలో భాగంగా గురువారం మండలంలోని విశ్వనాథపూర్ థానేధార్‌పల్లి, చంద్రు తండా, గ్రామాల్లో పార్టీ శ్రేణులను సమాయత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.800 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు అనంతరం భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధిప్రదాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రజలకు హామీలు ఇచ్చారో, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సుమారు రూ.800 కోట్ల అభివృద్ధి పనులు మంజూరీలు తెచ్చిన ఘనత కడియంకే దక్కుతుందన్నారు.ఈ అభివృద్ధి పనులకు జీఓలతో పాటుగా, టెండర్లు పూర్తయి, పనులు ప్రారంభించే దశలో ఉన్నట్లుగా పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పనులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. జన సమీకరణలు భాగంగా గ్రామకమిటీలు, మహిళాకమిటీలు, అనుబంధ సంఘాలు కలిపి వెయ్యి మందికి పైగా మూడు గ్రామాల నుంచి బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మంతెన ఇంద్రసేనా రెడ్డి, డైరెక్టర్ కుమారస్వామి, దుంపల పద్మారెడ్డి, సురేష్, రమేష్, గాదె బాబు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి ఆదాయం రూ.4.91 లక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆదాయం రూ.4.91 లక్షలు వచ్చిందని ఆలయ ఇంచార్జ్ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. గురువారం మోహన్ బాబు మాట్లాడుతూ వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో 2025-2026 సంవత్సరం కొబ్బరి కాయలు పూజా సామాగ్రి, లడ్డు పులిహెూర, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు బహిరంగవేలం ద్వారా రూ.4,91,000. దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు తెలిపారు. బుధవారం వల్మిడి శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో సీల్డ్ టెండర్, బహిరంగ వేలం పాట నిర్వహించామన్నారు. కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు పాలకుర్తి గ్రామానికి చెందిన ముద్రబోయిన సంతోష్ కుమార్ రూ.2 లక్షలు హెచ్చు పాట పాడి దక్కించుకోగా, లడ్డు పులిహెూర అమ్ముకునే హక్కు వల్మిడి గ్రామానికి చెందిన తాళ్ల నవీన్. రూ.2,60,000 బహిరంగ వేలం ద్వారా దక్కించుకున్నాడు.

కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కొండూరు గ్రామానికి చెందిన పుల్ల ఎల్లగౌడ్ రూ.31వేలు బహిరంగ వేలం పాట ద్వారా హక్కు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి, పాట దారులు, ఆలయ, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలపై దాడులు అడ్డుకోవడంలో ప్రభుత్వాలు విఫలం



- ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని

నవతెలంగాణ-జనగామ

మహిళలపై జరుగుతున్న దాడులను ఆపడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జనగామ జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని విమర్శించారు. ఐద్వా 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐద్వా జెండాను మోకు భవాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐద్వా ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్య లను పరిష్కరించడంలో అగ్రభాగాన నిలబడింది అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అన్నా రు. మహిళలని చైతన్యం చేయడంలో అనునిత్యం మహిళలకు అందుబాటు లో ఉంటూ మహిళా సమ స్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు ని ర్వహించి అనేక విజయాలను సాధించిన చరిత్ర ఐద్వాదేనన్నారు. మహిళలపై జరుగుతున్న హింస, దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని, నేరస్తులకు కఠిన శిక్షలు వేయడంలో ప్రభు త్వాలు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు. మణిపూర్‌లో మహిళలను వివస్త్రాలను చేసి రోడ్డుపై ఊరేగించారని సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించడం లేదని విమర్శించారు. బాలికలకు ఉచిత విద్యా, ఉచిత వైద్యం అందించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు.

అంగన్వాడీ, ఆశా, ఉపాధి కూలీ తదితర శ్రామిక మహిళలకు శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని విమర్శించారు. మహిళా సాధికారత సమానత్వం అందించాలని డిమాండ్ చేశారు. పురుషుడితో సమానంగా మహిళను ఎదిగేందుకు సమాజం, ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. మహిళను తక్కువ చేసి చూసే వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. మహిళ ఒంటరిగా తన పని తాను చేసుకుని క్షేమంగా తిరిగి ఇంటికి చేరుకునే పరిస్థితులు ఇంకా నెలకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు చింతల శ్రీలత, బండ రమాదేవి, ఎర్ర అనిత, దేవులపల్లి సౌందర్య, సుంచు ప్రభావతి, ఊర్మిల, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఐలయ్య మృతి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



మండలంలోని ఇరవేన్ను గ్రామానికి చెందిన లోంక ఐలయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో వుండగా గురువారం హైదరాబాద్‌లో ఒక ప్రైవేటు ఆసుపత్రి యందు తుది శ్వాస విడిచారు. ఐలయ్య రజక వృత్తిదారుల సంఘంలో అనేక కీలక పాత్రలు పోషించారు. ఒక పర్యాయం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎల్ల రాయని తొర్రూరు నందు డైరెక్టర్ గా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ లో పొన్నాల లక్ష్మయ్య, బసవరాజు సారయ్యలకు అత్యంత వీరవిధేయులుగా మెదిలినారు. గ్రామంలో ఎటువంటి సామాజిక కార్యక్రమం జరిగినాముందుండి పనిచేసేవారని గ్రామ ప్రజలు తమ సంతాపంలో తెలియజేశారు.

స్వయం పరిపాలనను స్ఫూర్తిగా తీసుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి

స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థిని, విద్యార్థులు పూర్తిగా తీసుకొని విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య సూచించారు. మండలంలోని చెన్నూరు ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులయ్యారు. స్వయంపరిపాలన దినోత్సవం విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధించారు.ఈ సందర్భంగా పోతుగంటి నర్సయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూనే విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబోధన అర్థమయ్యే విధంగా బోధిస్తారని తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పాఠ్యాంశాలను బోధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్కూరి రమేష్, ఉపాధ్యాయులు ఆర్ మనోహర్, శ్రీహరి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం



అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి రావుల సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని సిరిపురం సిపిఐ గ్రామశాఖ మోటకూరు శ్రీను అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి రావుల సదానందం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ జనరల్ సెక్రటరీగా బండ్రు సిద్దులు, జాయింట్ సెక్రటరీగా గ్యార శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి బండ వెంకన్న, బర్ల రాజు, బండ రామచంద్రం, బర్ల మల్లేష్, చీటకూర్ సుధాకర్, నాగరాజ్, దుర్గిబాబు, స్వామి, గణేష్, విజయ్‌కుమార్, పరుశరాములు, యాదగిరి పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పొన్న రాజేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని చాగల్లు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పొన్న రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఉన్నతికి పాటుపడతానని అన్నారు.

ముందస్తు హోలీ సంబురాలు

నవతెలంగాణ-మరిపెడ

హోలీ పండుగను సహజ రంగులతో, పర్యావరణహితంగా జరుపుకోవాలని మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు నందిగామ జనార్ధనాచారి పిలుపునిచ్చారు. గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ముం దస్తు హోలీ సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జనార్ధనా చారి మాట్లా డుతూ సురక్షితమైన, సహజ మైన పర్యావరణ అనుకూల రంగులను ఉపయోగించడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, ప్రకృతిలోని ఔషధ గుణాలున్న పువ్వులు, ఆకులు,సహజ రంగులతో హోలీ జరుపుకోవడం ఆరోగ్యకరమని అన్నారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు శ్రీశైలం, నెహ్రూ, ప్రకాష్,శౌరి, రమేష్‌రెడ్డి, లెనిన్, సార య్య, సురేష్,, బాబురావు, అనిత రాజకుమారి, సుధ, మంజుశ్రీ పాల్గొన్నారు.



గూడూరు : హోలీ పండను పురస్కరించుకొని మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్, యుపిఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు, న్యూత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ, సంబరాలు చేశారు. మండల కేంద్రంలోని అరవింద హైస్కూల్లో కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు హోలీ సంబరాలు నిర్వహించారు. బేతంచెర్ల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ముయబోయిన వెంకన్న, ఉపాధ్యాయులు రేగ సాంబయ్య, అంగన్వాడీ టీచర్ తిరుపతమ్మ ఆయా పాల్గొన్నారు.

14నుంచి 16వరకు వ్యవసాయ మార్కెట్‌కు మూడ్రోజులు సెలవు

నవతెలంగాణ కేసముద్రం రూరల్

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు ఈ నెల 14నుండి 16వరకు వరుసగా మూడు రోజులు సెలవులు ఉంటుందని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న హోలీ పండుగ, 15న వారాంతరపు సెలవు, 16న వారాంతపు యార్డ్ బంద్ ఉంటుందని తెలిపారు. కేసముద్రం మండల చుట్టుపక్కల గ్రామాల రైతులు గమనించి సహకరించాలన్నారు.

దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

- వామపక్షాల ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్ కేంద్రం అయినప్పటికీ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం తొర్రూరు వామపక్ష పార్టీల నాయకులు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు కేంద్రంగా వంద పడకల ఆసుపత్రి, సబ్ ట్రెజరీ కార్యాలయం, ఫైర్‌స్టేషన్, తొర్రూరు పెద్ద చెరువు ట్యాంక్‌బండ్ నిర్మాణం, ఇంటర్నల్ రోడ్లు, పూర్తిస్థాయిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు అజయ్ సారథి, చంద్రన్న రాజమౌళి, తమ్మెర విశ్వేశ్వరరావు, కొత్తపల్లి రవి, బొల్లం అశోక్, వీరన్న, పెరుగు కుమార్, తోట శ్రీనివాస్, మల్లయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

- ఎస్సై జి ఉపేందర్

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణంలోని బస్టాండ్ వద్ద శ్రీవాసవి దేవస్థాన కమిటీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఎస్సై జి ఉపేందర్ గురువారం ప్రారంభించారు. అనంతరం వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలం ప్రా రంభమై రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఆలయం తరుపున, చలివేంద్రం ఏర్పాటు చేయడం, మజ్జిగ వితరణ చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్య క్రమంలో శ్రీ వాసవి దేవస్థాన కమిటీ అధ్యక్షులు చలువాది సత్య నారాయణ, ప్రధానకార్యదర్శి వుప్పల నాగేశ్వర్ రావు కోశాధికారి దారం కుమారస్వామి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, కోశాధికారి గోపారపు నిరంజన్, ఆర్య వైశ్యులు, వ్యాపారులు బోనగిరి శంకర్, దామెర సరేష్, విశ్వప్రసాద్, చీదర వీరన్న, మాశెట్టి రమేష్,నాళ్ల కృష్ణమూర్తి, చలువాది శ్రీనివాసరావు, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



'పవన్' ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాం

జనసేన మండల అధ్యక్షుడు దేశెట్టి వెంకటేష్

నవతెలంగాణ-పెద్దవంగర

పవన్ కళ్యాణ్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని జనసేన మండల అధ్యక్షుడు దేశెట్టి వెంకటేష్ అన్నారు. మండలంలోని చిట్యాల గ్రామంలో ముందస్తుగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా పార్టీ పతాకాన్ని వెంకటేష్ ఆవిష్కరించారు. అనంతరం జనసేన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి వెల్తురి నగేష్‌తో కలిసి మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో పవన్ కళ్యాణ్‌కు రోజురోజుకు ఆదరణ పెరుగుతోందన్నారు. రాబోయే రోజుల్లో జనసేన విజయాన్ని ఎవరూ ఆపలేరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పీఠాపురంలో నిర్వహించే పార్టీ ఆవిర్భావ వేడుకలకు మండలం నుండి నాయకులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య సలహాదారులు పల్లెర్ల రమేష్, సీనియర్ నాయకులు రజనీకాంత్, తొర్రూర్ మండల జనసేన పార్టీ నాయకులు ఉమేష్, శంకర్, సతీష్, మధు, మండల సలహాదారులు మొగలగని శ్రీనివాస్, సోషల్ మీడియా నాయకులు ఆవుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కామారెడ్డిపల్లి యూపీఎస్‌లో ఘనంగా స్వయంపాలన దినోత్సవం

నవతెలంగాణ-పరకాల

పరకాల మండల కేంద్రంలోని కామారెడ్డిపల్లి యూపీఎస్ పాఠశాలలో గురువారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కేబీ శీలా ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు శీలా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న మేథో సంపత్తి, సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఏడో తరగతి విద్యార్థులు టి ప్రైణసా ప్రధానో పాధ్యాయురాలిగా, పి శిరీష తెలుగు ఉపాధ్యాయురాలిగా, ఆరో తరగతి విద్యార్థి సంస్కృతి హిందీ ఉపాధ్యాయురాలిగా, ఏడో తరగతి విద్యార్థులు ఏ.నితిన్ బయోసైన్స్ ఉపాధ్యాయుడిగా, బి తిలక్ గణితశాస్త్రం, ఆరో తరగతి విద్యార్థి పరశురాములు ఇంగ్లీషు ఉపాధ్యాయుడిగా వ్యవహరించి పాఠశాలు బోధించారు. పీఈటీగా ఐదో తరగతి విద్యార్థి జన్ను నిశాంత్ వ్యవహరించారు. విద్యార్థులు పాఠాలు బోధించేతీరు చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు అరుణాదేవి, నుజాత్‌పర్వీన్, జి రాంప్రసాద్, ఎం కీరవాణి, అఖిల విద్యార్థులను అభినందించారు.

23న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-గూడూరు

హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో మార్చి 23న జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.అనంతరం నిర్వహించిన సన్నాహక సమావేశంలో లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ...ఎస్ఎఫ్ఐ నాయకులు అనేక ఉద్యమాల్లో పాల్గొని అక్రమ కేసులను ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో ఎస్ఎఫ్ఐలో పని చేసిన వారందరూ సమ్మేళనంగా ఏర్పడడం శుభశుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి బానోతు రాజన్ గూడూరు మండల మాజీ కార్యదర్శి మంగ మహేందర్, మండల మాజీ అధ్యక్షులు బట్టు సురేందర్ బోడ వీరన్న, వీరన్న అశోక్ జిల్లా కార్యదర్శి పుట్ట మధు సురేష్ పాల్గొన్నారు.



మతోన్మాద వ్యతిరేక పోరాటాలకు సీపీఐ(ఎం) సన్నద్ధం

ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వ హయంలో నూతనంగా ప్రభుత్వ సంస్థలు నిర్మించకపోగా, ప్రస్తుతమున్న ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతుందని, మతోన్మాద వ్యతిరేక పోరాటాలకు సీపీఐ(ఎం) సన్నద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మండల విస్తృతస్థాయి సమావేశం మోడెం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26ఆర్థిక సంవత్సర బడ్జెట్లో తెలంగాణకు రాష్ట్రానికి నిధులు కేటాయింపులో సమితి తల్లి ప్రేమ కనబరుస్తుందని, గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కన్నా ఉపాధి హామీ, విద్యా వైద్యం ఇతర రంగాలకు కోత విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చినా మహబూబాద్ జిల్లాలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఊసేలేదని విమర్శించారు. తెలంగాణలో బిజెపికి చెందిన 8 మంది ఎంపీలు ఉండి, ఇద్దరు మంత్రులు ఉన్నా తెలంగాణకు నిధులు రాబట్టడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. కులాల, మతాల మధ్య వైశ్యమ్య భేదాలు సృష్టించ కుండా భిన్నత్వంలో ఏకత్వం లాగా అందరినీ సమానంగా చూడాలని అబి.ప్రాయపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం నర కావస్తున్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కొత్త పథకాలను ముందుకు తెచ్చి తెలంగాణ ప్రజలను అయోమయానికి గురి చేస్తుందని అన్నారు. తెలంగాణలో అర్హులైన అందరికీ పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పెంచకుండా జాప్యం చేస్తున్నారని, పింఛన్ల కోసం లబ్దిదారులు దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టబడతారు కల్పించి మిర్చి కింటాకు 25వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మండల కమిటీ సభ్యులు బొబ్బాల యాకుబ్‌రెడ్డి, చాగంటి కిషన్, వేల్పుగొండ సావిత్రి, తాడబోయిన శ్రీశైలం సోమరపు ఎల్లయ్య నీరుటి జలంధర్ కావటి నరసయ్య పొన్నాల జ్యోతి, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, శాఖ సభ్యులు ముద్రకోల శ్రీను, రాజశేఖర్, సభ్యులు జ్యోతి, కవిత, సుర్లపు ఉప్పలయ్య బండి దర్గయ్య పాల్గొన్నారు.



కనీస వేతనం రూ.25వేలు నిర్ణయించి అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

పెరుగుతున్న ధరలకనగుణంగా 73షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంటు పరిధిలో ఉన్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో కనీస వేతనాల జీవోలను సవరించాలని కోరుతూ సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిధిలో ప నిచేస్తున్న కోటి20లక్షల మందికి వర్తించే జీవోలను పెరుగుతున్న ధరలకనుగుణంగా 2012నుంచి నేటి వరకు సవరించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతన జీవోలను సవరించి రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుంచి 2023వరకు కనీస వేతనాలను ప్రతిపాదనలకే పరిమితం చేసిందన్నారు. గత ప్రభుత్వంలాగే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం యజమానులకు అనుకూలంగానే వ్యవహరిస్తుందని అన్నారు. కనీస వేతన సలహా మండలంలో కార్మికుల పక్షాన పోరాడే సిఐటియు వంటి కార్మిక సంఘాలను విస్మరించారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌ల వలన కార్మికులు హక్కులను కోల్పోతారని, కనీస వేతనం అడిగే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, తోట శ్రీనివాస్, మల్లయ్య, జనార్ధన్, రాములు, సారయ్య, సుధాకర్, జానీ, వీరన్న పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పవన్, రాకేష్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భాషాపాక పవన్, గుండ్ల రాకేష్ విమర్శించారు. గురువారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో జరిగిన ఎస్ఎఫ్ఐ పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం లాగే ఫీవరిస్తుందని మండిపడ్డారు. వ్యవహరిస్తుందని మండిపడ్డారు. విద్యారంగ సమస్యలపై జిల్లాలోని ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించడానికి వెళ్తే కనీసం అందుబాటులో ఉండటంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ నాయకులు సురేష్, చందు, వంశీ, అరుణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : రాబోయే తెలంగాణ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి ప్రభుత్వం 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల అధ్యక్షుడు కళ్యాణి ఆకాష్ డిమాండ్ చేశారు. గురువారం జరిగిన తొర్రూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 8600 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్ల విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల నాయకులు మహేష్, గణేష్, అనూష్, సతీష్ పాల్గొన్నారు.



గిరిజన సంస్కృత లెక్చరర్‌గా లింగానాయక్

సీఎం చేతుల మీదుగా నియామక పత్రం

నవతెలంగాణ -మరిపెడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొలువుల పండుగ అందిస్తుంది. తెలంగాణ రాష్ట్ర మొదటి గిరిజన సంస్కృత లెక్చరర్‌గా (గెజిటెడ్‌హోదా) డాక్టర్ జి. లింగానాయక్ నియామక పత్రన్ని గురువారం హైదరాబాదులో రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. లింగానాయక్ ఐదో తరగతి వరకు భావోజీగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తర్వాత పదవ తరగతి వరకు. మరిపెడ (బంగ్లా) శాంతి ఉన్నత పాఠశాలలో చదివారు. ఇంటర్ ,డిగ్రీ ఖమ్మంలో అభ్యసించారు.2011లో బిఎడ్ ఉస్మానియా యూనివర్సిటీ, 2013లో ఎంఏ సంస్కృతం ఉస్మానియా యూనివర్సిటీ, 2017-2024 పిహెచ్డి సంస్కృతం ఉస్మానియా యూనివర్సిటీలో చేశారు. సంస్కృతంలో కంపారేటివ్ స్టడీ ఆఫ్ భగవద్గీత, బంజారా భగవద్గీత అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మే 2024లో కాన్వకేషన్‌లో డాక్టర్ పట్టాను పొందారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సంస్కృత విభాగంలో పార్ట్‌టైం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కూడా పని చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే సంస్కృత సబ్జెక్టు నుండి పరిశోధన చేసి పిహెచ్డి అందుకున్న రెండో వ్యక్తిగా, బంజారా భగవద్గీతపై భారత దేశంలోనే మొట్టమొదటి పరిశోధన గ్రంథం సమర్పించిన వ్యక్తిగా పేరుపొందారు. స్వయంకషితో టీజీపీఎస్సీ నిర్వహించిన జూనియర్ లెక్చరర్స్ ఉద్యోగ నియమకాల్లో సంస్కృత సబ్జెక్టు నుండి ఎస్టి కేటగిరిలో రాష్ట్ర మొదటి ర్యాంక్ పొంది తెలుగు రాష్ట్రాల్లోనే తొలి గిరిజన సంస్కృత జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యారు.



డాక్టర్ సుధాకర్‌రావు సేవలు మరువలేనివి

-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు విశ్వేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు

దివంగత మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాయకులు, ప్రముఖ డాక్టర్ యన్ సుధాకర్‌రావు సేవలు మరువలేనివనిసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమర విశ్వేశ్వరరావు, సిపిఐఎం జిల్లా సభ్యులు బొల్లం అశోక్, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గురువారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యేగా కొనసాగిన ఐదేండ్లలో ప్రజలకు అవసరమైన, ముఖ్యమైన, కీలకమైన సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఉద్యమాన్ని నడిపించాడని అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంగా ఏర్పడటం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.హైదరాబాద్, వరంగల్, ఖమ్మం తదితర కార్పొరేట్ ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న వారికి బిల్లును తగ్గించడం డాక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడి వైద్య సేవలు అందించడానికి కృషి చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ఇతరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : మాజీ ఎమ్మెల్యే, పేదల వైద్యుడిగా పేరుగాంచిన స్వర్గీయ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు సేవలు చిరస్మరణీయమని, ఆయన మన మధ్యలో లేకపోవడం బాధాకరమని కొడకండ్ల ఏఎంసీ మాజీ చైర్మన్ ముత్తినేని రమ శ్రీనివాస్, చిట్యాల మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం వడ్డెకొత్తపల్లి గ్రామంలో సుధాకర్ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రైతు కో-ఆర్డినేటర్ తంగళ్ళపెల్లి మల్లికార్జున చారి, కేశబోయిన కుమారస్వామి, బొల్లు ఉషయ్య, మొర్రిగాడుదుల శ్రీనివాస్, ఎర్రగొల్ల రమేష్, దంతాలపల్లి శ్రీనివాస్, కేశబోయిన రామరాజు, దంతాలపల్లి జనార్ధన్, దండుగల ఎల్లయ్య, కేశబోయిన యాకన్న, కేశబోయిన సుభాష్, తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్-2పరీక్షలో 25వ ర్యాంక్ సాధించిన ఎస్సై శివ

ఘనంగా సన్మానించిన ఎస్సీ

నవతెలంగాణ మహబూబాబాద్

గ్రూప్-2పరీక్షలో ప్రతిభ చూపించి 25వ ర్యాంక్ సాధించిన ఎస్.ఐ. శివను జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించి ప్రత్యేకంగా సన్మానించారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్య క్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, క్రమశిక్షణ, కఠిన సాధన, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని తెలిపారు. మహబూబాబాద్ టౌన్ ఎస్సై శివ తన విధులను నిర్వ హిస్తూ చదువుపై ఆసక్తి కనబరచి ఉన్నత ర్యాంక్ సాధించడం ఇతర పోలీస్ అధికారులకు ప్రేరణగా నిలుస్తుందని ఎస్పీ ప్రశంసించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ,టౌన్ సీఐ దేవేందర్, ఆర్.ఐలు నాగేశ్వర్రావు, అనిల్, పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి

నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థులు సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, కేజీబీవీ ప్రత్యేకాధికారి గంగారపు స్రవంతి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి తొర్రూరు వారి ఆధ్వర్యంలో కేజీబీవీ పదోతరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష సామాగ్రిని అందజేశారు. అనంతరం సంస్థ అధ్యక్షురాలు వాణి, పద్మ,శైలజ తో కలిసి మాట్లాడారు. పరీక్షల సమయంలో విద్యార్థులు భయాన్ని వీడాలన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, సరిత, కళ్యాణి, సైదమ్మ, సత్యవతి, జానకి తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 20న చలో కలెక్టరేట్ మహాధర్నా

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఈ నెల 20న జరిగే చలో కలెక్టరేట్ మహా ధర్నాను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘంసిఐటి అనుబంధ జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కోశాధికారి ఎదునూరు శ్రీనివాస్ భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామ ఉపాధ్యక్షులు లింగాల వెంకన్న మేడబోయిన మల్లేశం నూనె సుధాకర్, నాగన్న వేముల వేసులాల్, నాంపల్లి దామోదర్, యాదగిరి సిహెచ్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

కృత్రిమ రంగులు వద్దు.. సహజ రంగులే ముద్దు..!

జన విజ్ఞానానికి వేదిక ఆధ్వర్యంలో సహజ రంగుల హోలీ సంబరాలు

నవతెలంగాణ-మరిపెడ

జన విజ్ఞాన వేదిక మరిపెడ మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బయగాని రామ్మో హన్, అయినాల నవీన్ కుమార్ ల ఆధ్వర్యంలో, మహబూబాబాద్ జిల్లా కమిటీ సహకారంతో సహజ రంగులతో పవిత్ర హెూళి జరుపుదాం, పవిత్రమైన హోలీ పర్వదినాన్ని సహజ రంగులతో జాలీ గా, పర్యావరణహితంగా జరుపుకుందామని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సభాధ్యక్షులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లంపేట ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి పండుగ ప్రత్యేకత ఉన్నదని, ప్రకతిలో లభించే ఆకులు నీటిలో కలిసి ఔషధాలుగా మనల్ని ఆరోగ్య వంతులుగా చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి మహబూబాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ మంగపతిరావు మాట్లా డుతూ సురక్షితమైన, సహజమైన పర్యావరణ అనుకూల రంగులను ఉపయోగించడం వలన మన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, ప్రకతిలో లభించే నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తాగాలని చెప్పారు. కూల్ డ్రింకు లలో అనేక రకాలైన హాని కరమైన రసాయన పదార్థాలు ఉంటాయని, వాటిని సేవించరాదని చెప్పారు. ప్రకతి లోని ఔషధ గుణాలున్న పువ్వులు, ఆకులు, సహజ రంగులతో హోలీ ఆడడం ఆరోగ్యకరమని అన్నారు. తరువాత వ్యాసరచన, ప్రసంగం పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. చివరికి విద్యార్థినీ విద్యార్థులు సహజ రంగులైన మోదుగ పూల రసం, బీట్రూట్ రసం, వివిధ ఆకుల, పూల రసాలతో తయారు చేసిన సహజ రంగులతో హెూలీ పండుగ జరుపుకున్నారు. కార్యక్రమం లో జెవివి మహబూ బాబాద్ జిల్లా పర్యావరణ విభాగాధిపతి యాకన్న మండల చెకుముకి కన్వీనర్ సుభాన్, ఉన్నత పాఠశాల , ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వలస కూలీ మృతి

నవతెలంగాణ-గార్ల

డోర్నకల్ అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు వచ్చిన వలస కూలీ అస్వస్థతకు గురై మరణించిన విషాద సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై రియాజ్ పాషా తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన మాకి శ్రీనివాస్ (35) అనే వ్యక్తి డోర్నకల్ సమీపంలో గల అండర్ బ్రిడ్జి వద్ద పనులకు వచ్చాడని, మద్యానికి బానిసై అస్వస్థతకు గురికాగా తోటి సిబ్బంది డోర్నకల్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం 108 అంబు లెన్స్‌లో గార్ల ప్రభుత్వా సుపత్రికి తీసుకొని రాగా అప్పటికే మతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి సోదరుడు నాగభూషణం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రియాజ్‌పాషా తెలిపారు.

సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం పోలీస్ శాఖ వారు సైబర్ నేరాలపట్ల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్ఐ టి శశాంక్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు సామజిక మాధ్యమాల వాడకం తగ్గించుకొని చదువుపట్ల శ్రద్ధ వహించి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. గంజాయి, గుట్కా, పాన్ పరాగ్, మద్యం తాగడం, బానిసలుగా మారి జీవితాన్ని బుగ్గి పాలు చేసుకుంటున్నారని, వాటికి దూరంగా ఉంటూ భవిష్యత్తును ఉన్నతంగా మార్చుకోవాలన్నారు. ఎక్కడ ఇలాంటి తప్పుడుపోకడలు కనిపించినా 100 కాల్ చేయాలని, సైబర్ నేరాల గురించి 1930 కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రమేష్, అనిల్, లచ్చయ్య, సమ్మయ్య, కవిత, పోలీస్‌లు పాల్గొన్నారు.

మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

నవతెలంగాణ - ములుగు



మార్చి 19లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్‌డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేక రిజిస్టర్‌లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27లోపు ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏంఆర్ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పందుల బెడద నుంచి రక్షించాలి

పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

ఉర పందుల బెడద నుంచి తమను రక్షించాలని కాటారం మండలంలోని దామెరకుంట గ్రామస్తులైన ఇండ్ల సందీప్,అయిత సాయి, సింగవేన మల్లేష్ యాదవ్,ఇండ్ల లచ్చయ్య,ఆత్మకూరి స్వామి యాదవ్, వెంకటస్వామి, లింగయ్య, పర్వతాలు, తిరుపతి, వలి, జనార్దన్ తదితరులు గురువారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెంపకందారులు తగు జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నారు. తమను బెదిరింపులకు గురిచేస్తూ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా పందులను అదుపు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ముందస్తు హోలీ సంబురాలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ముందస్తు హెూలీ సంబరాలు జరుపుకున్నారు. పలు రకాల రంగులు పూలతో విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా ఒకరికొకరు రంగులు పూసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.కుమారస్వామి, జి.దేవేంద్ర, కే.జలెందర్, ఎం.శ్రీధర్,డి చంద్రమౌళి, జి స్వర్ణలత, జి అనుష, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన మచ్చిక సమ్మక్క, మైలారం గ్రామం వీఆర్ఏ బూర శివశంకర్ మృతిచెందగా బాధిత కుటుంబాలకు గురువారం బియ్యం పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వెంపటి భువన సుందర్. తాజా మాజీ సర్పంచ్ మాధం మమత - సుధాకర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు సురేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు కప్పల సంతోష్, వేంపటి సురేందర్, యూత్ నాయకులు బొచ్చు ప్రమోద్, మధాం పవన్, గుడ్డేటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు బహుమతులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్యూలింగ్ మహా ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎక్కువ పెట్రోలు సెల్ చేసినందుకు డ్రా ద్వారా ఎంపికైన పదిమంది కస్టమర్లకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. మహాదేవపూర్ సీఐ రామ్ చందర్ రావు చేతులమీద పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిపిసిఎల్ డీలర్ చల్లా తిరుపతిరెడ్డి, బంకు మేనేజర్ కిరణ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్‌డ్రైవ్‌లో వ్యక్తికి 2నెలల శిక్ష

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని మంగళవారం సాయంత్రం కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి వాహన తనిఖీలు చేపట్టారు. వికారాబాద్, పరిగి గ్రామంకు చెందిన ముదావత్ రాజు మద్యం సేవించి అతి వేగంగా లారీ నడుపుకుంటూ వస్తుండగా కాళేశ్వరం ఎస్సై డ్రంక్ డ్రైవ్ టెస్ట్ చేయగా పట్టుబడ్డాడు. వెంటనే కేసు నమోదు చేసి భూపాలపల్లి కోర్టుకు ప్రవేశపెట్టగా గురువారం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఇట్టి వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష,1000 రూపాయల ఫైన్ విధించి రెండు రోజుల నిమిత్తం పరకాల సబ్ జైలుకు తరలించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లకు బైక్ ఇవ్వకూడదని, వాహనదారులు తప్పకుండా వాహన పత్రాలను కలిగి ఉండాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని కాళేశ్వరం ఎస్సై తమాశరెడ్డి హెచ్చరించడం జరిగింది.

ఫేక్ డీడీ.. లారీ పట్టివేత

మహాదేవపూర్ మండలంలోని అన్నారం క్వారీకి ఇసుక లోడు కోసం వచ్చిన లారీ ఓనర్ సాండ్ ఆర్డర్ రిసిప్ట్‌లో ఆర్డర్ నెంబర్ను వేరే లారీ పేరు మీదు గల ఆర్డర్ నెంబర్ వేసి ఫేక్ డీడీ తీసుకొని వస్తుండగా టిఎస్ఎండిసి వారు తనిఖీ చేసి పట్టుకున్నారు. లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి ఫిర్యాదు చేశారు. దీంతో కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి లారీని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. మహబూబునగర్ జిల్లా కొత్తపేటకు చెందిన మంజలి కురుమన్నగా, లారీ ఓనర్ మియాపూర్ శేర్లింగంపల్లి కి చెందిన జయేంద్ర నాయక్‌గా గుర్తించామని ఎస్సై తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహదవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో తలారి రాజలింగం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇటీవల మరణించారు. గురువారం బాధిత కుటుం బాన్ని కాంగ్రెస్ పార్టీ సూరారం గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి పరా మర్శించి ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, చల్ల మహేష్, ములకల రవి, సాగర్, దుర్గం విశాక్ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితుడికి సెల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం రాంనగర్‌కి చెందిన గుర్రం శుశత్ సంక్రాంతి సెలవులకు గ్రామానికి ఆర్‌టీసి బస్ లో వస్తున్న సమయంలో మొబైల్ పోయింది. చిట్యాల పీఎస్‌లో దరఖాస్తు ఇవ్వగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ గుర్తించి సుశత్‌కి గురువారం అప్పచెప్పారు ఏఎస్సై సమ్మిరెడ్డి, కానిస్టేబుల్ లాల్ సింగ్ పాల్గొన్నారు.



ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని అకినేపల్లి మల్లారంలో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి వెంకటరమణ దంపతులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి కృష్ణారెడ్డి, భార్గవ్, దాట్ల సుబ్బరాజు భూమా రంగారావు, గుమ్మడి బాపయ్య, గంగాధర్ రెడ్డి, మాధవరెడ్డి, అకినేపల్లి మల్లారం టి కొత్తగూడెం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

వైద్యురాలు యమున

నవతెలంగాణ-మంగపేట

వేసవి ఎండల పట్ల తగిన అవగాహన కలిగి ఉండి వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఎవరైనా వడదెబ్బకు తగిలితే వారిని చల్లటి ప్రదేశానికి తరలించి నీరు లేదా ఓఆర్ఎస్ పానీయాలు తాగించి శరీరాన్ని తడి గుడ్డతో తుడవటం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రమాదాన్ని గ్రహించి దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు. ఉపాధి హామీ పనులు వద్ద మిర్చి తోటల వద్ద పనిచేస్తున్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బద్రు, తాసిల్దార్ తోట రవీందర్, ఏవో చేరాలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రధానం : పైడాకుల అశోక్

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ పార్టీలోని ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధానంగా పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. గురువారం సాయంత్రం మండలానికి వచ్చిన ఆయన మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని గ్రామాల అభివృద్ధికి సంబంధించిన విషయాలను తన దృష్టికి తీసుకువస్తే మంత్రి సీతక్కతో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యానయ్యా, హిదాయతుల్లా మురుకుట్ల నరేందర్, కర్రీ నాగేంద్రబాబు గుమ్మడి సోమయ్య, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సమస్యలు పరిష్కరించాలి

ఆదివాసీ సంఘాల నాయకులు

నవతెలంగాణ-మహాదేవపూర్

గిరిజన సమస్యలు పరిష్కరించాలని ఆదివాసీ సంఘాల నాయకులు కోరారు. మహాదేవపూర్ మండలకేంద్రానికి గురువారం విచ్చేసిన ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రను ఆదివాసీ సంఘాల నాయకులు కలిసి వారు విన్నవించారు. గిరిజన సంక్షేమ అభివృద్ధి కోసం మహాదేవపూర్ మండలంలో పూర్తిస్థాయిలో డిటీడిఓని, ఏటిడిఓని సిబ్బందిని నియమించాలని కోరారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల లో సబ్జెక్ట్ టీచర్ల కొరత ఉన్నదని, తదితర ఆశ్రమపాఠశాలల లో కొత్తగా నోటిఫికేషన్ జారీ చేసి సబ్జెక్ట్ ప్రకారం సీఆర్‌టిలను నియమించాలని అన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలను అప్గ్రేడ్ చెయ్యాలని కోరారు. జీసీసీ ని బలోపేతం చేసి అటవీ ఉత్పత్తులను సేకరించాలన్నారు. జీసీసీ సబ్సిడీ లో ఎరువులు, ఇప్పించాలని అన్నారు. గిరిజనుల కోసం వ్యవసాయ బోర్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ జయశంకర్ జిల్లా అధ్యక్షులు గుర్పింగ బాపు, తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మడె సత్యనారాయణ, ఐటిడిఏ సాధన సమితి గొరిగే కిరణ్ కుమార్,మట్టి క ష?, నాయకపోడు జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య జిల్లా నాయకులు,మడె కుమార్,రాంనేని అశోక్, రాంనేని రాజబాబు జీసెస్ డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

జిబిఎం ఇండియా ఆధ్వర్యంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బోరునరసాపురం గ్రామంలో గురువారం జిబిఎం ఇండియా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా జివిఎం డైరెక్టర్ డాక్టర్ సల్వానోస్ గ్రామంలోని 300 మంది పేద ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనం తరం సెల్వానోస్ మాట్లాడుతూ మండల ప్రజలకు తమ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తామని తెలిపాడు. ప్రస్తుతం తమ సంస్థ ఆధ్వర్యంలో మండలంలో 12 బోరుబావులు నిర్మించామని మరి మీ సేవా కార్యక్రమాలు విస్తతం చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దేవరాజు ఎల్లేశా, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, ధూళిపాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం పరిధి అన్నారం సబ్ సెంటర్ లోని నాగేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖది కారి డాక్టర్ మధుసూదన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు వృద్ధి చెందకుండా చూడాలని అన్నారు. శానిటేషన్, మలేరియా, డెంగీ, తదితర వ్యాదులు వైద్య సిబ్బంది చేస్తున్న సిరా కలెక్షన్, మలేరియా రక్త నమూనాలు మలేరియా రాపిడ్ టెస్ట్‌లు, నిర్ధారణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుస్మిత డాక్టర్ రమ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ ,ఎపిడోమలోజిస్ట్ భాష్య ,జిల్లా ఎపిడమిక్ టీం మెంబెర్స్ పరమేశ్వర్, గోపి, సతీష్ హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య,ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్‌యం విజయ, ఆశ వర్కర్స్ జరీనా, స్వరూప, దేవేంద్ర, సంధ్య అంగన్వాడీ టీచర్ శారద పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం సూరారం లోని ఎస్ఎస్‌విఎం ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్లో గురువారం సెల్ఫ్ గవర్నమెంట్ డే సెలబ్రేషన్ జరిపారు. విద్యార్థులే టీచర్స్ అయి స్టూడెంట్స్‌కి పాఠాలు చెప్పారు. పాఠశాల హెచ్‌ఎంగా వ్యవహరించిన వడ్లకొండ ప్రణోజ్ఞ ప్రతి క్లాస్ను పర్యవేక్షించి స్టూ డెంట్స్‌ను ఉత్తేజపరిచారు. కరస్పాండెంట్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ సెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహణ వల్ల విద్యార్థులలో కాన్ఫిడెంట్ లెవెల్స్ పెరు గుతాయని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీలత, టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీఓ శ్రీధర్ రావు, జీపీ సిబ్బందికి సన్మానం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్

నవతెలంగాణ -తాడ్వాయి

ఇటీవల మండలంలోని కొండపర్తి గ్రామాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి లో గవర్నర్ పర్యటన విజయవంతం కావడానికి, పరిశుభ్రంగా గ్రామాన్ని తీర్చిదిద్దడంలో క ృషి చేసిన మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) శ్రీధర్ రావు, తాడ్వాయి పంచాయతీ కార్యదర్శి రేగ రాజశేఖర్, గ్రామపంచాయతీ సిబ్బందిని గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మహిళలకు చీరెలు సమర్పించారు. అనంతరం కొండపర్తి గ్రామస్తులు మాట్లాడుతూ.. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు, మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చుపటేల్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, నాయకులు కర్రీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కవయిత్రి మొల్లా జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల కేంద్రంలోని ఐబీ విశ్రాంతిభవన ఆవరణలో కుమ్మర ఆడపడుచు కవయిత్రి మొల్ల 585వ జయంతి వేడుకలను శాలివాహన సంఘం కుమ్మరి రాష్ట్ర నాయకులు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముళ్ళ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నాటి కాలంలోనే తన కలంతో అందరికి సమాదానం చెప్పిన మహనీయురాలన్నారు. మండల కేంద్రంలో శాలివాహన సంఘం కమిటీ హాల్ నిర్మాణానికి స్థలంతో పాటు ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ లు బన్సోడా రామారావు,కేదారి ప్రవీణ్ ఇరిగేషన్ శాఖ ఏఈ రవి, శాలివాహన సంఘం నాయకులు సందీప్, రాజశేఖర్,నాగరాజు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చీర్లవంచ రమేష్ చారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొడవటంచ మహా జాతరకు ప్రత్యేక బస్సులు

భూపాలపల్లి బస్సు డిపో మేనేజర్ ఇందు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి మహా జాతరకు నేటి నుండి భూపాలపల్లి, పరకాల నుండి ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు గురువారం భూపాలపల్లి బస్సు డిపో మేనేజర్ ఇందు ఒక ప్రకటనలో తెలిపారు. కొడవటంచ ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని బట్టి బస్‌ల సంఖ్య పెంచడం జరుగుతుందని అన్నారు.భూపాలపల్లి బస్ స్టేషన్ ఎంక్వయిరీ నెంబర్ 7382854256 ని సంప్రదించాలని మేనేజర్ కోరారు.

ఒడ్డుగూడెం ప్రాథమిక పాఠశాలలో చేతి పంపు మరమ్మతులు

విద్యార్థులకు, గ్రామస్తులకు త్రాగునీటి సౌకర్యం

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయతీ పరిధిలోని "ఒడ్డుగూడెం" గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు చేతి పంపు కరాబై నీటి కష్టాలతో విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. గత రెండు రోజుల క్రితం మంగళవారం నవతెలంగాణ దినపత్రికలో "బడిలో నీటి కష్టాలు.. త్రాగునీటికి విద్యార్థుల అవస్థలు అనే శీర్షికన కతనం ప్రచురించితమైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ డీఈ సునీత, ఏ ఈ నవీన్ కుమార్‌లు వెంటనే స్పందించారు. గురువారం ఒడ్డుగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం లోని, కుర్సం నారాయణ ఇంటి వద్ద కూడా బోర్ పంపు మెకానిక్ నిమ్మల సత్యనారాయణ రెడ్డి తో రెండుచేతి పంపు లను మరమ్మతులు చేయించారు. దీంతో ఆ గ్రామంలో విద్యార్థులకు గాని, గ్రామ ప్రజలకు గాని దాహార్తి తీర్చినట్లు అయింది. ఆ గ్రామం లోని ప్రజలు నవతెలంగాణ దినపత్రికకు, ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ ఎఫెక్ట్

ప్రశాంతంగా హెూలీ వేడుకలు జరుపుకోవాలి

భూపాలపల్లి పట్టణ సీఐ డి నరేష్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా హెూలీ వేడుకలు జరుపుకోవాలని గురువారం భూపాలపల్లి పట్టణ సిఐ డి నరేష్ కుమార్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సాంప్రదాయబద్ధమైన,సహజ సిద్ధమైన రంగులతో హెూలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. విషపూరిత కెమికల్స్‌తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. హెూలీ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. హెూలీ సందర్భంగా మద్యం సేవించి చెరువులు కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని అన్నారు. అనంతరం హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ఐ రేఖ అశోక్

నవతెలంగాణ-గణపురం

ప్రజలందరూనేడు జరగబోయే హెూలీ పండుగను ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా హెూలీ వేడుకలు జరుపుకోవాలని ఎస్ ఐ రేఖ అశోక్ తెలిపాడు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ, సహజ సిద్ధమైన రంగులతో హెూలీ సంబరాలు జరుపుకోవాలన్నారు.

ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలి : ఎస్సై

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల ప్రజలందరూ ప్రశాంతంగా హెూలీ వేడుకలు జరుపుకోవాలని టేకుమట్ల ఎస్ఐ సుధాకర్ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ సహజ సిద్ధమైన రంగులతో హెూలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.

ఇతరులకు ఇబ్బంది కలిగించొద్దు : ఎస్ఐ ఎ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా హెూలీ పండుగను ప్రశాంతంగా సంబరంగా జరుపుకోవాలని పస్రా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. గురువారం పస్రా పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమలాకర్ మాట్లాడారు. ముందుగా మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. మండల వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని, వైన్స్ షాపులు కూడా మూసి ఉంటాయని అన్నారు.ఇతరుల అనుమతి లేకుండా రంగులను పుయ్యరాదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై జాగ్రత్తలు వహించాలన్నారు. యువత, విద్యార్థులు మద్యం సేవించి వాహనాలను నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. నదులు, వాగులు, చెరువులలో ఈత రాని వారు వెళ్లకుండా ఉండడం శ్రేయస్కరమని తెలియజేశారు. మండల వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు ఏర్పాటు చేసి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. యువత రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటివి చేయకుండా తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

హైకోర్టు అడ్వకేట్ పులిగంటి సురేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి జిల్లాలోని ఖమ్మంపల్లి నుంచి వయా మండలంలోని తాడిచెర్ల మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు డబుల్ రోడ్డుకు రూ.33 కోట్ల 70 లక్షల నిధులు మంజూరు చేసి ప్రత్యేక జీవో 113ను తీసుకొచ్చిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో తాడిచెర్ల గ్రామానికి చెందిన , హైకోర్టు అడ్వకేట్ పులిగంటి సురేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు డేంజర్ జోన్లో నివసిస్తున్న భూ నిర్వాసితుల గ హాలను సేకరించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ కేటాయించాలని మంత్రిని కోరినట్లుగా తెలిపారు. ఆయన వెంట తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షులు కేసారపు రవి ఉన్నారు.

వడదెబ్బ పట్ల అవగాహన కల్పించాలి

తాడ్వాయి తాసిల్దార్ జె సురేష్ బాబు

నవతెలంగాణ -తాడ్వాయి

ప్రస్తుత వేసేవి కాలంలో కూలీలు, ప్రజలు, విద్యార్థు లు వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, అందుకు అధికారులు సిబ్బంది విద్యార్థులకు ప్రజలకు కూలీలకు అవగాహన కల్పించాలని, స్థానిక తాసిల్దార్ జె సురేష్ బాబు, ఎంపీడీవో సుమన వాణి, ఎం పీ ఓ శ్రీధర్ రావు, ఎంఈఓ కేశవరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు భవన్ లో మండల వైద్య, విద్య, వ్యవసాయ శాఖ, పంచాయతీ కార్యదర్శులు, ఐసిడిఎస్ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు అధిక మొత్తంలో నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, పనికి ఆహార పథకం వెళుతున్న కూలీలకు, వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పించాలన్నరు. వారు పని చేస్తున్న చోట్ల త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. మండల వ్యాప్తంగా ఎక్కడనైనా ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవనే ఆరోపణ రావద్దని, అవసరమైన పక్షంలో అదనపు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తెప్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి వైద్యులు సిద్ధంగా ఉండాలని అన్నారు. డ్వాక్రా గ్రూపు మహిళలచే వ ద్ధులకు అవగాహన కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. బడి పిల్లలను ఎట్టి పరిస్థితిలో బయటికి పంపవద్దని విద్యాశాఖ అధికారులకు సూచించారు. గ్రామాలలో ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడిన పక్షంలో వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. కూలీలు వడదెబ్బకు గురైన పక్షంలో వెంటనే వారిని తరలించడానికి 108 సిబ్బంది అప్రమత్తంగా ఉండి దగ్గర్లోని ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. కూలీలు ప్రతిరోజు 11 గంటల లోపే పనులను ముగించుకోవాలని, ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి కుమార్ యాదవ్, కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంజిత్, కొడిశెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్, ఐకెపి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు పద్ధతిలో వైద్యుల నియామకం

ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ క్రాంతికుమార్

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటిడిఏ

ఏటూరునాగారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధి ఏజెన్సీ ఏరియా గిరిజన మండలలో వైద్య ఆరోగ్య విభాగం జాతీయ ఆరోగ్య మిషన్‌లో, మాతా శిశు ఆరోగ్య, ఎపిడమిక్ బృందాలలో ఖాళీగా ఉన్న మూడు వైద్యాధికారి సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ క్రాంతికుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మల్టీ జోన్ ఒకటి లో భాగంగా కాళేశ్వరం బాసర రాజన్న భద్రాది జోన్ లలో స్థానికత కలిగి ఉండాలన్నారు. ఎంబిబి ఎస్ పట్టభద్రులై మెడికల్ కౌన్సిల్లో పేరు నమోదు చేసుకొని జులై 2024 నాటికి 46 సంవత్సరాలు లోపు ఉండాలన్నారు. ఒక సంవత్సరం కాంట్రా క్టు పద్ధతిలో తీసుకోవడం జరుగుతుందన్నారు అర్హత ఆసక్తి గల అభ్యర్థులు తమ జిరాక్స్ ద వీకరణ పత్రాలతో ఈ నెల 21 సాయంత్రం 5 గంటల లోపు ఐటీడీఏ ఉపవైద్యాధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను అంగీకరించబడవని తెలిపారు.

వర్గీకరణ అయ్యేవరకు నియమకాలు ఆపాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ

నవతెలంగాణ-మహదేవపూర్

వర్గీకరణ అయ్యేవరకు నియమకాలు ఆపాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ చేస్తున్న నిరాహార దీక్షలు గురువారం కొనసాగాయి. ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ పాల్గొని మద్దతు ప్రకటిస్తూ నిరసన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ 59 కులాలకు సమన్యాయం జరిగే వరకు నియామకాలు ఆపి వర్గీకరణను సంపూర్ణంగా అమలుపరిచి నియామకాలను విడుదల చేయాలని వారు. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ముజ్జు మండల ఉపాధ్యక్షులు అహ్మద్ , మండల కోశాధికారి ఖమర్ పాషా . మాదిగ యువసేన మండల అధ్యక్షుడు మంతెన రవితేజ, ఎమ్మార్పీఎస్ నాయకులు వేమునూరి జక్కయ్య, చందు, గట్టయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్లు డ్రైనేజీలు పూర్తి చేయాలి

సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు అరూరి కుమార్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ 29వ డివిజన్ రామన్నపేట రఘునాథ్ కాలనీలో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న అంతర్గత సీసీ రోడ్లు డ్రైనేజీలను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు అరూరి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రామన్న పేట ప్రాంతంలో వివిధ వాడలలో ఇంటింటి సర్వే నిర్వహించిన సందర్భంగా రఘునాథ్ కాలనీలో పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయి రఘునాథ్ కాలనీలో కొంతకాలంగా అంతర్గత సీసీ రోడ్లు,సైడు డ్రైనేజీలు లేక కొన్ని కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు సర్వే బందానికి తెలియజేశారని భగీరథ నల్లాలు వేసి రోడ్లు వేయకుండా వదిలేసినటువంటి పనులు పెండింగ్లో ఉన్నాయని అలాంటి అంతర్గత సీసీ రోడ్లను డ్రైనేజీలను తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నాగాని పనులుపూర్తిచేయడం లేదని, తక్షణమే అంతర్గత రోడ్లను డ్రైనేజీలను పూర్తి చేయాలని లేనిపక్షం ఆందోళన ఈ కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పులిమాటి శివ, కేకే, రమేష్ ,శంకర్, సూరం కుమార్, మాదాసు వీరస్వామి దుప్పటి బాబు, సురేందర్ ,కిరణ్,ఆరేపల్లి బాబు పాల్గొన్నారు

కార్మిక భవనం కూల్చివేతపై ఎస్సీ కమిషన్ విచారణ

నవతెలంగాణ కాశిబుగ్గ



నగరంలోని ఆజాంజాహి మిల్లు కార్మిక భవనం కూల్చివేతపై గురువారం జాతీయ ఎస్సీ కమిషన్ విచారణ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ తన కార్యాలయంలో పలు దళిత, ప్రజాసంఘాల, కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ గంగుల దయాకర్ కాశిబుగ్గ జేఏసీ కన్వీనర్ కొణతం కష్ణ చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమళ్ల లక్ష్మణ్, మా నాన్న ఆజం జాహి మిల్లు కార్మికుడు కన్వీనర్ ఆకేన వెంకటేశ్వర్లు బిజెపి నాయకులు సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, పోలేపాక మార్టిన్ లూథర్, తదితరులు మాట్లాడుతూ గతంలో జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ వడ్డేపల్లి రామచందర్ వరంగల్ నగరంలో పర్యటించినప్పుడు కార్మిక భవనం కూల్చివేతపై విచారణ జరిపించాలని తాము వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా పలువురు కార్మికులు నాయకులు తమకు జరిగిన అన్యాయాన్ని తహసిల్దార్ కు వివరించారు. 75 సంవత్సరాలుగా కార్మికుల సమావేశాలు సభలకు వేదికైనా కార్మిక భవనాన్ని తప్పుడు పత్రాలతో కబ్జా చేసి భవనాన్ని కూల్చడాన్ని తీవ్రంగా ఖండించారు. తప్పుడు పత్రాలతో కార్మిక భవనాన్ని కబ్జా చేసిన నరేష్ రెడ్డిని, కూల్చిన ఓం నమశ్శివాయలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు సింగిరెడ్డి యశోద, హరి నారాయణ, గుత్తికొండ రవి, పల్లకొండ సుధాకర్, కొంపల్లి ప్రవీణ్, ఆరోగ్యం, సందీప్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి కృషి చేయాలి

మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి సూచించారు. మండలంలోని బూర్గుమల్ల ప్రాథమి కోన్నత పాఠశాలలో గురువారం వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు, ఉపాధ్యా యులచే తయారు చేయబడిన బోధన కత్యములు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, పాఠశాల కమిటీ చైర్మన్ గండి భవాని హాజరైయ్యారు. పాఠశాల అభివద్ధిలో భాగస్వాములైన వారిని సత్కరించారు. అకడమిక్ అంశాలలో ప్రథమ స్థాయిలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానం చేయబడిన బహుమతులను సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సట్ల కిరణ్ కుమార్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇలాంటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం, విద్యార్థుల ప్రగతిని ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి సందేశాన్ని ఇచ్చినట్లు అవుతుందన్నారు. అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ మడత శ్రీనివాస్‌ను, ఉపాధ్యాయ బృందాన్ని అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జగదీశ్వరి, సుమన్ కళ్యాణీ, మధు సుదన్, చంద్రబాను, రజనీదేవి, రమేష్, దివ్య రాజు, సంతోష్, ఎమ్మార్సి సిబ్బంది ప్రవీణ్,శిల్ప, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళపై అఘాయిత్యం చేసిన వ్యక్తి రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండలంలోని ఓ గ్రామానికి చెందిన వితంతు మహిళపై అదే గ్రామానికి చెందిన ఓ పత్రికలో విలేకరిగా పని చేస్తున్న ఆకుల అశోక్ అనే వ్యక్తి బుధవారం మహిళ ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి మహిళను బలాత్కారం చేశాడు. బలత్కారానికి గురైన మహిళా మనస్థాపానికి గురై ఆత్మహత్యయత్నం చేసింది. కుటుంబ సభ్యులు మహిళను నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చెన్నారావుపేట ఎస్సై రాజేష్‌రెడ్డి కేసు నమోదు చేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు ప్రాథమిక విచారణ చేపట్టిన సీఐ శ్రీనివాస్ ఆకుల అశోక్‌పై రేపు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్,ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

ఎన్ఎస్ఆర్ ఆస్పత్రిలో కిడ్నీ దినోత్సవం

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధి ఆరేపల్లి శివారులోని ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో డయాలసిస్ క్లినిక్ మూత్ర పిండాల ఆరోగ్యం ముందస్తు గుర్తింపు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ కెవి అపోలో రీచ్ ఎంఎస్ఆర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కష్ణమూర్తిలు చురుకైన కిడ్నీ సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అపోలో డయాలసిస్ క్లినిక్ భారతదేశమంతట సమగ్ర అవగాహన ప్రచారాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత మూత్ర పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధిని నివారించడానికి మూత్రపిండాల ఆరోగ్యం ప్రమాద కారకాలు జీవనశైలి మార్పులపై ఇంటరాక్టివ్ సెక్షన్లకు నాయకత్వం అంశాలపై చర్చించారు.

దేవాలయ పునర్నిర్మాణానికి జోరుగా విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివధి పునర్నిర్మాణానికి గోపనపల్లికి చెందిన క్రీ. శే. రొడ్డ ఎల్లయ్య- వీరలక్ష్మి జ్ఞాపకార్థం వారి అల్లుడు కూతురు సంద ఎల్లయ్య- మాల్లికంబ, మనుమడు విజయ్‌కుమార్‌లు రూ.10,116 విరాళంగా అందజేశారు. అదే గ్రామానికి చెందిన వర్కాల కల్యాణి 5,116,అలాగే శివరాత్రి దూడయ్య-శకుంతల 5,116,దాసరి వెంకటలక్ష్మి 5,116,అలాగే చెన్నారావు పేట మండలం ఖాదర్‌పేటకు చెందిన అరిగేల రాజేష్-సునీత దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి విరాళంగా రూ 10,116లు అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు గురువారం తెలిపారు.

లక్ష్యాన్ని సాధించాలంటే 'విద్య' ఆయుధం

-పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్నుల పంపిణీ

నవతెలంగాణ-ఖానాపురం



విద్యను ఆయుధంగా మరల్చుకొని లక్ష్యాలను సాధించే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని, విద్యతోనే ఉన్నత శిఖరాలను అవరోదించవచ్చని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు, అవియుక్త్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధరావుపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ఆదర్శ పాఠశాలలో 10 వ తరగతి విద్యను అభ్యసిస్తున్న సుమారు వందమంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లను, పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి గురువులకు, పాఠశాలకు, గ్రామానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు, పల్స ప్రశాంత్, బొల్లం హరీష్, కట్లోజు శివాచారి, యూత్ నాయకులు అక్రమ్, చాట్ల నాగరాజు, పాషా, తరుణ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి కోసం ప్రార్థించండి



ఘనంగా ఫాతిమా మాత ఉత్సవాలు

బిషప్ డాక్టర్ ఉడుమల బాల

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ శాంతికి ఫాతిమామాతను ప్రార్థించాలని వరంగల్ కతోలిక బిషప్, విశాఖ అగ్ర పీఠాధిపతిగా ఎంపికైన డాక్టర్ ఉడుమల బాల పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 9గంటలకు ఫాతిమా కథిడ్రల్ చర్చి ప్రాంగణంలో అద్భుత ఆంథోని వారి పుణ్యక్షేత్రం ఆవరణలో ఘనంగా జరిగిన ఫాతిమా మాత పండుగలో బిషప్ సమిష్టి దివ్యబలి పూజను సమర్పించారు. ఈ సందర్భంగా ఉడుమల బాల మాట్లాడుతూ ఫాతిమా మాతను పోరాట స్త్రీగా అభివర్ణించారు. మొదటి ప్రపంచ యుద్ధాన్ని నిలిపివేసింది ఫాతిమామాతనేనన్నారు. ఈ జూబ్లీ సంవత్సరంలో ఈ పండుగను జరుపుకోవడం, ప్రపంచంలో అశాంతి నెలకొన్న నేపథ్యంలో ఫాతిమామాతను ప్రార్థించడం ద్వారా శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. పోర్చుగీసు దేశంలో ముగ్గురు చిన్నారులకు కనిపించిన ఫాతిమా మాత ప్రపంచ శాంతి కోసం జపమాల జపించాలని తెలిపిందన్నారు. ముగ్గురు చిన్నారులలో ఇద్దరినీ ఇప్పటికే పునీతులుగా ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. జపమాలలోని విశిష్టతను అర్థం చేసుకోవాలన్నారు. దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఫాతిమామాతనే మనల్ని సంరక్షిస్తుందన్నారు. కుటుంబ ప్రార్థనలు తగ్గుతున్నాయని, ఈ జూబ్లీ సంవత్సరంలో నిరీక్షణతో ప్రార్థించాలన్నారు.క్లిష్టసమయాల్లో మరియ మాత మనకు తోడుగా వుంటుందన్నారు. ధ్యానం మరిచిపోయి ప్రజలు పరధ్యానంలో పడి పోయారన్నారు. ధ్యానంతో, ఆధ్యాత్మికతతో మనం చేసే ప్రార్థన ఎన్నో ఫలితాల నందిస్తుందన్నారు. ఈ దిశగా విశ్వాసులు తమ విశ్వాసాన్ని ధృడపరుచు కోవాలన్నారు. ఫాతిమా మాత పండుగ సందర్భంగా 12 జిల్లాల ప్రజలకు బిషప్ ఉడుమల బాల శుభాకాంక్షలు తెలిపారు. తొలుత బిషప్ డాక్టర్ ఉడుమల బాలను ప్రత్యేక వాహనంపై తీసుకొని మేళతాళాల నడుమ, పూలు చల్లుతూ ఘనంగా అద్భుత ఆంతోని వారి పుణ్యక్షేత్రానికి తోడ్కొని వచ్చారు. సత్యోపసందేశం పరీక్షలలో ప్రతిభను కనపరిచిన వారికి ఫాదర్ తాటికొండ జోసెఫ్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో బహుమతులను బిషప్ బాల అందించారు.



మహా తేరు యాత్రతో షురూ..

ఫాతిమామాత పండుగ బుధవారం సాయంత్రం 5.30 గంటలకు ఫాతిమామాత తేరును బిషప్ ఉడుమల బాల ప్రార్థించి ప్రారంభించారు. ఫాతిమా కథిడ్రల్ చర్చి నుండి ప్రారంభమైన తేరు (రథయాత్ర) ఫాతిమానగర్ జంక్షన్ నుండి ఫాతిమా కాంప్లెక్ మీదుగా, సెయింట్ గాబ్రియెల్స్ స్కూల్, దర్గా రోడ్డు నుండి సెయింట్ ఆన్స్ వృద్ధాశ్రమం మీదుగా మళ్లీ ఫాతిమా కథిడ్రల్ చర్చి వరకు సాగింది. అనంతరం ఫాతిమామాత వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి బిషప్ డాక్టర్ ఉడుమల బాల దివ్యసత్ప్రసాదాన్ని స్థాపించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సుమారు 2 వేల మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆంథోని వారి పుణ్యక్షేత్రంలో ఫాదర్ జయప్రతాప్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి పోటీలలో విజయం సాధించిన వారికి బిషప్ బహుమతులను అందచేశారు. ఈ దివ్యబలిపూజలు ఫాతిమా కథిడ్రల్ విచారణ గురువులు ఫాదర్ కాసు మర్రెడ్డి, ఛాన్సలర్ ఫాదర్ కె. జోసెఫ్, సహాయ విచారణ గురువు ఫాదర్ అశీర్వాదం, ఫాదర్ విజయపాల్, ఫాదర్ తాటికొండ జోసెఫ్, బిషప్ సెక్రటరీ ఫాదర్ అనుకిరణ్, ఫాదర్ గంగారపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బిషప్ బాలకు ఘనసన్మానం

పూజలను సమర్పించిన అనంతరం విశాఖ అగ్ర పీఠాధిపతిగా ఎన్నికైన డాక్టర్ ఉడుమల బాలను వరంగల్ డయసీస్ కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. అనంతరం ఫాతిమా కథిడ్రల్ విచారణ కౌన్సిల్ ఆధ్వర్యంలో బిషప్‌కు ఘనంగా సన్మానం చేశారు. మాజీ డిప్యూటీ సిఎం డాక్టర్ తాటికొండ రాజయ్య, సతీమణి ఫాతిమామేరి బిషప్‌ను శాలువా కప్పి సన్మానించారు. 49వ డివిజన్ కార్పొరేటర్ మానస రాంప్రసాద్ బిషప్‌ను సన్మానించారు. సాయంత్రం 5.30 గంటలకు జరిగిన పూజ అనంతరం ఫాతిమా మాత పండుగ పతాకాన్ని సహాయ విచారణ గురువు ఫాదర్ ఆశీర్వాదం అవరోహణం చేసి పండుగను ముగించారు.

ఆకట్టుకున్న గాయకబృందం

వరంగల్ డయసీస్ సిసిలియా మ్యూజిక్ అకాడమి డైరెక్టర్ ఫాదర్ నమిండ్ల సురేందర్, నల్లా ప్రణీల్ నేతృత్వంలో గాయకబృందం ఆలపించిన పాటలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ పండుగలో 12 జిల్లాలకు చెందిన ఫాదర్లు, సిస్టర్లు, బ్రదర్లు, విశ్వాసులు పాల్గొని పండుగలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్



మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్ని కల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీ క్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 ఏండ్లు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పిం చాలని అన్నారు. ఓటర్ జాబి తా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావే శాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదే శించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసు కోవాలని, సమావేశా నికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్‌లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. సమావేశంలో తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై యువతకు అవగాహన అవసరం

కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్వర్ణలత

నవతెలంగాణ-వరంగల్



ఎయిడ్స్ వ్యాధిపై యువత అవగాహనను పెంపొందించుకోవాలని కాత్రియ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్వర్ణలత అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన యువజన సంఘాల సభ్యులకు ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ హాల్‌లో లైంగిక వ్యాధులపై అవగాహన కార్యక్రమంను నెహ్రూ యువ కేంద్ర సూపరిండెంట్ బానోతు దేవిలాల్ అధ్యక్షతన నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రొఫెసర్ స్వర్ణలత మాట్లాడుతూ శరీరానికి ఆకలి దాహం ఏలాంటివో, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తికి లైంగిక వాంఛ అలాం టిదేనని, యువత నిగ్రహశక్తిని పెంపొం దించు కోవాలని సూచించారు. అపరిచితులతో లైంగిక సంబంధాలు పెట్టుకుంటే ఎయిడ్స్ వ్యాధికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని హితవుపలికారు. ప్రభుత్వ బాలుర ఐటిఐ ప్రిన్సిపాల్ చందర్ మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా దఢంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం యువత కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ పింగళి నరసింహారావు, సీకేఎం హాస్పిటల్ ఐసిటిసి కౌన్సిలర్ నర్సింగరాజు లు యువతకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ప్రోగ్రాం నిర్వాహకులు యువ జ్యోతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు లాదెళ్ల సుశీల్ కుమార్, న్యాయవాది బానోత్ మహేందర్, ఏవీవీ డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.శ్రీనివాస్, ప్రభుత్వ బాలుర ఐటిఐ ట్రైనింగ్ ఆఫీసర్ రవి పాల్గొన్నారు.

ఇరిగేషన్ డీఈపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



ఎస్సారెస్పీ కెనాల్ రిజర్వాయర్‌కు నీళ్ల రాకుండా చేస్తున్న ఇరిగేషన్ డీఈ రాజుపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని గురువారం మండల కేంద్రంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు కూసం రాంచందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పర్వతగిరి సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్‌రావుతో కలిసి మాట్లాడారు. కేంద్రానికి చెందిన రిజర్వాయర్ సాగునీరుకు, తాగునీరుకు, ఎంతగానో ఉపయోగపడుతున్న క్రమంలో అందులోకి మాత్రం ఎస్సారెస్పీ నీరు రావడం లేదని ఆరోపిస్తున్నారు. రిజర్వాయర్ లోపల నాటు వేసిన రైతులతో, చేపలు పట్టే వారితో కుమ్మక్కై నీరు రానీయకుండా ఎస్ఆర్ఎస్పి కెనాల్ తుమ్ దగ్గర రాత్రింబగళ్లు ఒక మనిషిని తూము దగ్గర వుంచి నీరు రాకుండా చేస్తున్నాడని ఆరోపించారు. చెరువు లోపల ఎప్పటికీ నీరు ఉండడం వలన ఉప్పునీరు అవుతుందని అందుకే నీరు వదలటం లేదని అంటున్నాడన్నారు. చెరువులోకి వచ్చే తూమును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, చేసిన వారిపై ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వారు కోరుతున్నారు. ఎస్సారెస్పీ కాల్వను మట్టిని తరలించకపోతున్న చూసి చూడనట్టు ఉంటున్నారని, రిజర్వాయర్‌లోకి నీరు తీసుకురావడానికి వెళ్లిన రైతులపైనే డిఈ రాజు కేసులు పెడతానని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా రిజర్వాయర్ లో నీరు నింపాలని ఆయకట్టు రైతులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్‌రావు, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ దారంపూర్మ చందర్, సురేందర్ రావు, అజయ్ రావు, కంటెం సుధాకర్, నరెడ్ల సూరయ్య, జంగ సాంబయ్య, రమేష్, కనకరాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదు

నవతెలంగాణ-పర్వతగిరి

త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో మాదిగలకు 11శాతానికి చట్టబద్ధత కల్పించాలని లేని యెడల ముఖ్యమంత్రి, ప్రభుత్వం మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య హెచ్చరించారు. మండలంలో గురువారం నాటికి రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. 15 లక్షల మాలలు ఉంటే ఐదు శాతం ఇచ్చి 32 లక్షల మాదిగలకు 9శాతం ఇవ్వడం విడ్డూరంగా ఉందని, దీనిని రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో 11శాతానికి చట్టబద్ధత కల్పించవలసిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. మాదిగ జాతి తోటే ఈ స్థాయికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మాదిగ జాతిని అణగ తొక్కుతూ మాలవారికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ వారితో కొమ్ము కాయడం ఎంతవరకు సమంజసమని, రాజకీయంగా వారికి ఎక్కువ స్థానాలు ఇవ్వడం న్యాయం కాదని అన్నారు. ఇప్పటికైనా మీరు మీ మనసు మార్చుకోకపోతే మాదిగల ఆగ్రహానికి లోను కావడం తప్పదని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనిల్, చల్ల రాజు, బరిగల ఉప్పలయ్య బొట్ల వెంకటయ్య, చిర్రా ఎల్లయ్య, ప్రదీప్, నరసన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంహెచ్ నగర్‌లో సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రజాసమస్యలపై గురువారం సిపిఐ (ఎం) కాశిబుగ్గ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎంహెచ్ నగర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి బషీర్ మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 10నుండి 20వరకు ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా గురువారం 13వ డివిజన్ ఎంహెచ్ నగర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించగా ప్రజలు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన 6గ్యారంటీల అమలుకు రాబోయే బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. గుడిసెవాసులందరికీ తమ పేరు మీద ఇంటి నెంబర్ కేటాయించాలని, అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రైతు భరోసా, పంట రుణాలు అందించాలన్నారు. గుడిసె వాసులు నివసిస్తున్న కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మేకల లింగయ్య రమేష్, కుమార్, మార్త భాగ్య, కత్తుల పూలమ్మ, సునీత, అనిత, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



పారిశుధ్య పనులు సక్రమంగా చేలాట్టాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే శానిటేషన్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. శానిటేషన్ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా గురువారం ఏడవ డివిజన్ పరిధి మెయిన్ రోడ్ హనుమకొండ బస్టాండ్ ప్రాంతాలలో కమిషనర్ ఆకస్మికంగా తనిఖీలు జరిపి శానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది గ్యాంగ్ వర్కులు ఏరియాల్లో క్లీనింగ్‌తో పాటు డ్రైన్ లు క్లీనింగ్ చేసిన క్రమంలో స్థానికుల సంతకాలు తీసుకొని లాగ్ బుక్‌లో నమోదు చేయడంతో పాటు మొబైల్ నంబరు రాయాలని, స్వచ్ఛ ఆటో దారులు లాగ్ బుక్ లు నిర్వహించాలని, పిన్ పాయింట్ ప్రోగ్రాంను పాటించాలని, చెత్త సేకరణ కు సంబంధించిన సమాచారం లాగ్‌బుక్‌లో ఎంట్రీ చేయాలని, సమయ పాలన పాటిస్తూ సూచించిన షెడ్యూలు ప్రకారం చెత్త సేకరణ జరగాలని అన్నారు. ఈ ప్రక్రియను శానిటరీ ఇన్స్పెక్టర్‌లు నిత్యం పర్యవేక్షిం చాలని కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, పాల్గొన్నారు.

ఎంపీపీఎస్‌లో ముందస్తు హోలీ వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పర్వతగిరి పాఠశాలలో గురువారం ముందస్తుగా హోలీ వేడు కలు నిర్వహించారు. విద్యార్థులకు హోలీక దహనం గురించి చెప్పడం వివరించారు. రంగుల ప్రాధాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, ఏపీసీ చైర్ పర్సన్ నీరటి జ్యోతి,ఉపాధ్యాయులు లలితాదేవి, సుభాషిణి, రామస్వామి, నవీన్ కుమార్, ప్రసాద్ మరియు కిషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

అభయ హస్తానికి నిధులు కేటాయించాలి

దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్

నవతెలంగాణ-కాశిబుగ్గ



బడ్జెట్ సమావేశాలలో అంబేద్కర్ అభయ హస్తానికి నిధులు కేటాయించాలని దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘీ ఏలేందర్, జన్ను రవిలు డిమాండ్ చేశారు. గురువారం శివనగర్ లోని తమ్మెర భవన్ లో జరిగిన దళిత హక్కుల పోరాట సమితి సమావేశంలో సంఘీ ఏలేందర్ జన్ను రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయహస్తం పేరు మీద ప్రతి దళిత కుటుంబానికి రూ.12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి 14నెలలు గడుస్తున్న దాని గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య స్పందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించేలా చూడాలని లేనియెడల ఈనెల 16న స్టేషన్ ఘన్ పూర్ లో జరిగే సీఎం సభను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఖిలా వరంగల్ మండల కార్యదర్శి రాచర్ల రాజేందర్ నాయకులు మంద నవీన్, ఠాగూర్ సునీత, వేల్పుకొండ నర్సింగరావు, మేకల కుమారస్వామి పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

కమిషనర్ చాంబర్ ఎదుట సీఐటీయూ నిరసన

నవతెలంగాణ-వరంగల్

నెలవారి వేతనాలు పై ఆధారపడి జీవించే మున్సిపల్ కార్మిక కుటుంబాలు అలాంటిది నెల పూర్తయి 14రోజులు కావస్తున్నా ఇంతవరకు వేతనాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం, హనుమకొండ వరంగల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మార్చి 13న గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ ఛాంబర్ ముందు ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, సీఐటీయూ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి ఉప్పలయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల జీవితాలు ఒక్క నెల టైం కి వేతనాలు రాకపోతే, కుటుంబాలు అల్లాడిపో తున్నయని ఉప్పలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 18 వరకు వేతనాలు ఇవ్వకుంటే వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ ముందు ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని, టి ఉప్పలయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు సింగారపు బాబు, వరంగల్ జిల్లా సీఐటీయూ నాయకులు సింగారపు కృష్ణ, జీవన్, హనుమకొండ జిల్లా రాష్ట్ర కమిటీలు వ్యాస బాబు. పాల్గొన్నారు.

నవతెలంగాణ
12
వరంగల్
శుక్రవారం మార్చి 14, 2025



కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల మహిళా అధ్యక్షులుగా మాసాని సువర్ణ రెండోసారి నియామకం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన మాసాని సువర్ణను కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా రెండవసారి నియమించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కల్నాటి పార్వతమ్మ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సువర్ణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మరోసారి అవకాశం కల్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కు మహిళా కాంగ్రెస్ నాయకులకు పర్వతగిరి మండల పార్టీ నాయకులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని క్రమశిక్షణతో పనిచేస్తానని అన్నారు.

ఏఐసిడబ్ల్యుసి రాష్ట్ర అధ్యక్షునిగా ప్రవీణ్ నియామకం

నవతెలంగాణ కాశిబుగ్గ

ఆల్ ఇండియా కాన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ (ఏఐసీడబ్ల్యుసి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా వరంగల్ నగరానికి చెందిన చిలువేరు ప్రవీణ్ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం ఏఐసీడబ్ల్యుసి జాతీయ చైర్మన్ విఖ్యాత్ షేనాయ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దేవేంద్ర తివారి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా విఖ్యాత్ షేనాయ్ మాట్లాడుతూ ప్రవీణ్ గత 18సంవత్సరాలుగా వినియోగదారుల ఉద్యమంలో క్రియాశీలకంగా వివిధ స్థాయిలలో సమర్థవంతంగా పనిచేసినట్లు తెలిపారు. అనంతరం చిలువేరు ప్రవీణ్ మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల సంక్షేమ మండలిని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ నాయకులు సాంబరాజు చక్రపాణి, పల్లెపాడు దామోదర్, మొగిలిచర్ల సుదర్శన్, తదితరులకు కతజ్ఞతలు తెలియజేశారు.



పాఠశాలకు ఫ్యాన్‌లు బహుకరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం రోళ్లకల్‌లోని ఆర్‌డిఎఫ్ రోళ్లకల్ పాఠశాల కు పాఠశాల ఎస్ ఎం సీ చైర్మన్ కందకట్ల ప్రకాష్ నూతనంగా నిర్మించిన డైనింగ్ హల్ లోకి తనవంతు సహాయంగా గురువారం ఫ్యాన్‌లు బహుకరణ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తను ముందుంటానని చెప్పారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాషబోయిన రాములు మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలు ఇబ్బంది పడకుండా మీ వంతు సహాయంగా ఫ్యాన్‌లు అందించినందుకు పాఠశాల తరుపున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెడ్మాస్టర్ రమేష్, పీఎస్ ఇంచార్జ్ బాలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సఖి సెంటర్‌తో మహిళలకు భద్రత

సఖి సేవలపై, హక్కులు, చట్టాలపై మహిళలకు అవగాహన

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వంచే నడిపించబడుతున్న సఖిసెంటర్‌తో మహిళలకు, చిన్నారులకు, వద్ధులకు భరోసా భద్రత కల్పించబడుతుందని సఖి సెంటర్ లీగల్ కౌన్సెలర్ శోభారాణి అన్నారు. మండలంలోని గుండ్రపల్లి, అలంఖానిపేట గ్రామాలలోని మహిళ సంఘాల సభ్యులతో సర్వోదయ సంస్థ అద్వర్యం లో సఖి సెంటర్ నిర్వాహకులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహన సదస్సుకు సఖి సెంటర్ లీగల్ కౌన్సెలర్ శోభారాణి హాజరై మాట్లాడుతూ సఖిసెంటర్తో మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవద్ధుల సంక్షేమశాఖ, సర్వోదయ సంస్థ అధ్వర్యంలో పని చేస్తోందని, మహిళలకు, పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్ల తో భరోసా కల్పిస్తున్నాయన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు మహిళల బాలికల హక్కులు చట్టాల పై గహహింస చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, పోస్కో చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేసు వర్కర్ తిరుమల , వివో ఏ సుభాషిణి, మహిళ సభ్యులు పాల్గొన్నారు.

వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

నవతెలంగాణ-నెక్కొండ

పూర్తిస్థాయిలో ఎస్సీ వర్గీకరణ చేసిన అనంతరమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఈదునూరి వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం నెక్కొండ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలో వెంకన్న పాల్గొని మాట్లాడారు. నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని నోటిఫికేషన్లను ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత చేపట్టాలని, మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవుల కేటాయింపు ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లోనే ఈ నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కమలహాసన్, మండల సలహాదారులు కందిక వీరస్వామి, విద్యార్థి సంఘ నాయకులు ఇదినూరి సురేష్, స్వామి, రామచందర్, డెక్క అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటు బాధితున్ని

పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలింపు

నవతెలంగాణ-నెక్కొండ

పాముకాటుకు గురైన బాధిత రైతును 108 అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో తక్షణమే స్పందించిన ఎస్సై బాధితుడిని పోలీసు వాహనంలో ఆస్పత్రికి తరలించి ప్రాణహాని నుంచి కాపాడిన సంఘటన నెక్కొండలో జరిగింది. నెక్కొండ మండలంలోని బొల్లికొండ గ్రామానికి చెందిన బాలాజీ అనే వ్యక్తిని చేనులో పాము



కరువగా చికిత్స కోసం నెక్కొండకు కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. 108అంబులెన్స్ వాహనం అందుబాటులో లేకపోవడంతో తక్షణమే స్పందించిన ఎస్సై మహేందర్ తన వాహనంలో రైతును ఆసుపత్రికి తరలించి చికిత్సా చేయించారు. రైతు కోసమే తక్షణమే స్పందించడంతో ప్రజలు అభినందించారు.

స్కానింగ్ సెంటర్లు తనిఖీ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ఆయుష్ హాస్పిటల్‌ను పరిశీలించినప్పుడు ఆసు పత్రిలోని రికార్డులను నిర్వహణ సక్రమంగా చేయాలని రికార్డ్‌లను రెండు సంవత్సరాల వరకు భద్రపరచాల్సి ఉంటుందని తెలిపారు. ఆరోగ్య హాస్పిటల్ స్కానింగ్ సెంటర్‌ను పరిశీలిం చినప్పుడు రికార్డుల నిర్వహణ సరిగా లేనందున షోకాజు నోటీసు జారీ చేస్తున్నట్లు, అనంతరం శారద నర్సింగ్ హోంను తనిఖీ చేశారు. అంతే కాకుండా ప్రైవేట్ హాస్పిటల్లో నిర్వాహకులు వారు అందించి సేవలకు సంబంధించిన ధరల పట్టికను వాడుక భాషలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ను కూడా ప్రదర్శించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, ఎల్డి కంప్యూటర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

టైర్ బ్లాస్ట్.. పల్టీ కొట్టిన కారు..





-ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం
-దశదినకర్మకు హాజరై తిరిగి వస్తుండగా ఘటన
మృతులు ఖిలా వరంగల్ నివాసులుగా గుర్తింపు
-ప్రమాదాలకు అడ్డగా మారిన ఐనపల్లి గ్రామం

నవతెలంగాణ-ఖానాపురం

అకస్మాత్తుగా కారు టైరు బ్లాస్ట్ కావడంతో, కారు గాలిలో పల్టీలు కొట్టిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ముగ్గురు గాయాలతో బయటపడిన సంఘటన మండలంలోని ఐనపల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. ఏసిరెడ్డి యశోద (80) బోలు గొడ్డు మాణిక్యమ్మ (78) వీరిద్దరూ అక్క చెల్లెలు గాక.. యశోద కుమారుడు రమేష్ కారు డ్రైవింగ్ చేస్తున్నారు. మాణిక్యమ్మ కుమారుడు హరీష్ వారి కూతురు అనిత. వీరందరూ కలిసి కురవి గ్రామంలో దశదినకర్మ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో ఐన పల్లి గ్రామ సమీపంలో నేషనల్ హైవే 365 రహదారిపై అకస్మాత్తుగా కారు టైరు బ్లాస్ట్ కావడంతో కారు గాలిలో పల్టీకొట్టి పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టి ఆగినట్లు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న ఏసిరెడ్డి యశోద,బోలుగొడ్డు మాణిక్యమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన క్షతగాత్రులు ఖిలా వరంగల్ నగరానికి చెందిన వారిగా గుర్తించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా ఐనపల్లి గ్రామం ప్రమాదాలకు అడ్డాగా మారిందని, ఇటీవల కాలంలో చాలామంది ప్రయాణికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు, నేషనల్ హైవే బాధ్యులు స్పందించి హైవేపై అక్కడక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

మండల ప్రత్యేకాధికారి ఎం నీరజ

నవతెలంగాణ-పర్వతగిరి



వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి,సాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఎం. నీరజ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో తాగునీరు, సాగునీరు, నర్సరీ లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో బోర్లు అన్ని రిపేర్లు చేయించి ఉంచాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా తాగునీరు, సాగునీరు సమస్యలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈ మరియు ఇరిగేషన్ శాఖ ఏఈ లను ఆదేశించారు. అన్ని గ్రామాల్లోని నర్సరీలలో జూన్ వరకు మొక్కలు అందుబాటులో ఉండాలని, ఖాళీ సంచులలో నారు లేదా విత్తనాలు వేయాలని, అన్ని నర్సరీ లలో మునగ, కరివేపాకు మొక్కలు పెంచాలని ఆదేశించారు.అనంతరం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో టార్గెట్ ప్రకారం కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు (నీడ, తాగునీరు, మెడికల్ కిట్) ఉండాలని సూచించారు.తదుపరి ఎంపీఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజుల్లో 100శాతం టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని,ఎస్ బీ ఎం పెండింగ్ ఉన్న మరుగుదొడ్లను ఈ నెలాఖరులోగా నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ మరియు ఇరిగేషన్ ఏఈలు, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-వరంగల్



మట్టెవాడ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు 68మందికి ఎగ్జామినేషన్ ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్నులను వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, సీఐ గోపి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ప్రశాంతం గా పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల గౌరవాలను కాపాడాలని తమ వ్యక్తిగత ఆకాంక్షలకు అనుగుణంగా పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. సీఐ గోపి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాం టి చెడు అలవాట్లకి లోను కాకుండా వ్యక్తిగత క్రమశిక్షణ పాటించి ఉన్నత విద్యాభ్యాసం వైపు దృష్టి సారించాలని జీవితంలో గొప్పగా స్థిరపడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్ అధికారులు అందించిన ఎగ్జామినేషన్ మెటీరియల్ స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశీస్సులకు అనుగుణంగా విద్యార్థులు లక్ష్య సాధన కోసం కషి చేయాలని కోరారు. పోలీస్ అధికారులకు పాఠశాల పక్షాన విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పదవ తరగతి విద్యార్థిని రష్మిక మాట్లాడుతూ పోలీస్ అధికారులు అందించిన ఈ నైతిక మద్దతును ఎప్పుడు గుర్తుంచుకుంటామని చక్కగా చదువుకొని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉత్తమ మార్కులు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీ కిరణ్ కుమార్, డి కిరణ్ కుమార్, వి అజయ్ బాబు, షౌకతలి, ఎం బిక్షపతి, ఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ లక్షణాలుప్రథమ చికిత్స పైఅవగాహన

వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి

నవతెలంగాణ- మరిపెడ



ఎండాకాలంలో వడదెబ్బకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి రవి పలు సూచనలు చేశారు. గురువారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూఎండలు తీవ్రముగా ఉన్నప్పుడు మనిషి శరీరములో ఉష్ణోగ్రతను నియంత్రించే కేంద్ర మండల నాడి వ్యవస్థ దెబ్బ తినడం జరుగుతుందన్నారు. వడదెబ్బ తగిలిన శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారిలో 40శాతం మరణాలు సంభవిస్తాయి. ఇది చాల ప్రమాదకరమైనదని. వేసవి కాలంలో సాధారణంగా అపాయానికి గురి చేసేదని వడదెబ్బ దానినే సన్ స్ట్రోక్ లేదా హీట్ స్ట్రోక్ అంటారు. తీవ్ర స్థాయిలో వడదెబ్బ తగిలితే ప్రాణాలు పోయే ప్రమాదము కూడా ఉంటుందన్నారు. కనుక వడదెబ్బ తగిలిన వ్యక్తికి తక్షణమే వైద్య సహాయంఅందించాలి.ముఖ్య లక్షణాలుతలనొప్పి,తలతిరగడము ,నాలిక ఎండి పోవడము/ పిడచ కట్టుకుపోవడము /చెమట పట్టుకుండుట,ఎండి పోయిన చర్మముతో ఎక్కువ జ్వరం కలిగి ఉండడం,మగత కలవరింతలు, ఫిట్స్,పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి.ముఖ్య కారణాలు శరీరంలో ఎక్కువ వేడి ఉత్పతి కావడం, శరీరం ఎక్కువ ఉష్ణాన్ని కోల్పోవడము.

-వడ దెబ్బ తగలాగానే చేయాల్సిన పనులు

వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి, అతని శరీరంపై వుండే దుస్తులను తొలగించి చల్లని నీటితో కడగడము కానీ, చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవడము చేయాలి, ఐస్ ముక్కలను గుడ్డతో ఉంచి శరీరాన్ని తుడిచి, చల్లని గాలి తగిలేలాచూడాలి,రోగగ్రస్తులకు చల్లని నీరు లేదా ఉప్పు ఇతర లవణాలు కలిపిన నీటిని త్రాగించాలి. ఓ.ఆర్‌యస్-ద్రావకాన్ని త్రాగించాలి. అయితే ఇవన్ని భాదితునికి డాక్టరుకి చూపించే లోగా చేయవలసిన చర్యలు. స్పహ కోల్పోతే మాత్రము సమయం వధా చేయకుండా వైద్య సహాయం అందే ఏర్పాటు చేయాలి.

ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలు.50 సంవత్సరముల వయస్సుపై బడినవారు తమ ప్రయాణాలలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ వెంట తీసుకొనివెళ్ళాలి. వేడిమి ఎక్కువగా ఉన్నచోట ఎక్కువ శ్రమతో కూడిన పనిచేయడం ఉదాహరణ కు హెూటల్స్ వంటగదుల్లో పనిచేసేవారు, కార్మికులు, రైతులు, నిర్మాణపనులు, ఇటుక బట్టీలలో పనిచేయువారు, రక్షకభటులు, రోడ్డుప్రక్కన వ్యాపారం చేయు చిరువ్యాపారులు, ఎండలో ప్రయాణం చేసేవారు. గర్భిణీలు పాలిచ్చే తల్లులు, అప్పుడే పుట్టిన పిల్లలు, పసిపిల్లలు.ముఖ్యంగా రేకుల షెడ్డులో నివసించేవారు అధికజాగ్రతలు తీసుకోవాలి.అనారోగ్యంతో బాధపడుతున్నవారు గుండెజబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహము కలవారు.వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్తచర్యలుసాధ్యమైనంత వరకు మిట్ట మధ్యాహ్నం ఎండలో 12 గ%శీ%. నుండి 4 గం. వరకు తిరగకుండా జాగ్రత్త వహించాలి.తప్పని సరిగా బయటకువెళ్ళ వలసిన పరిస్థితులలో ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఉప్పు కలిపిన పళ్ళ రసాలు త్రాగి బయలుదేరాలి.వేసవి కాలములో తెల్లని దుస్తులు ధరించాలి, నల్లని వస్త్రాలు ధరించకూడదు.ఆల్కాహాల్ సేవించడం వల్ల రక్తనాళాలు వ్యాకోచించి ఎక్కువ చెమట వచ్చేలా చేస్తాయి. అది విషమ పరిస్థితి కి దోహదం చేస్తుందన్నారు.కనుక ఆల్కహాల్ సేవించరాదని,

ఇంటి గదులు ఉష్ణోగ్రతను తగ్గించడానికి కిటికీలకు తలుపులకు తెరలను వాడి వేడినితగ్గించవచ్చును. ఫ్యాన్లు, ఎయిర్ కూలర్లు వాడాలి.వేడిగా ఉన్నపుడు ఎండలో గొడుగు లేకుండా తిరుగరాదు.తప్పనిసరి పరిస్థుతలలో మండుటెండలో బయటికి వెళ్ళాలంటే మంచి నీటి బాటిల్‌ని వెంట తీసుకోని వెళ్ళాలి. వేసవికాలంలో బయటకు వెళ్ళే అవసరం ఉంటే ఉదయం/ సాయంత్రం సమయాలలో వెళ్ళేలా ఏర్పాటు చేసుకోవాలి.తలకు తెల్లని టోపీ లేక రుమాలు లేకుండా ఎండలో తిరుగరాదు. వడదెబ్బకు గురి అయిన వారు కోలుకుంటున్న లక్షణాలు లేనిచో శీతల వాతావరణంలో దగ్గరలోని హాస్పిటల్ చేర్చటంలో ఏ మాత్రం ఆలస్యం చేయరాదని డాక్టర్ రవి తెలిపారు.



మృతుని కుటుంబానికి అండగా తోటి మిత్రులు

-దాతత్వం చాటిన స్నేహబంధం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన మానేపల్లి విజయ్ కుమార్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందినారు. తనతోపాటు 1988-89 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న తోటి విద్యార్థులు మతుని కుటుంబానికి అండగా నిలిచి దాతృత్వాన్ని చాటుకున్నారు. మృతుని కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని వారికి అండగా నిలవాలని, ప్రతి ఒక్కరు తల ఇంత పోగేసుకుని రూ.50వేల రూపాయలను దశదినకర్మలో భాగంగా వారి కుటుంబానికి అందించి స్నేహ బంధాన్ని చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కలిసి చదువుకున్న వారికి ఎటువంటి ఆపద వచ్చిన మిగతా స్నేహితులందరు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగడి వెంకటేశ్వర్లు చిట్యాల దయాకర్, చెడిపాక ఉపేందర్, వేర్పుల లింగయ్యశేరు శ్రీను, కొండ్లె భాస్కర్, సోమ వెంకన్న, పులి వెంకన్న, చిర్రగాని బిక్షపతి,గంగా జమున, షేక్ జమాల్ బి, బి విజయ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. గురువారం మండలంలోని నాంచారి మడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఈవోగా భానోత్ చరణ్ కుమార్, ఎంఈఓగా సముద్రాల సాయికుమార్, హెచ్ఎం గా బానోతు నిఖిల్ , ఉపాధ్యాయులుగా పలువురు వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం నాయిని రాజేందర్ అభినందించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు స్వయం పరిపాల దినోత్సవం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమారాణి, విజయ్ కుమార్, సిఆర్‌పి వీణ పాల్గొన్నారు.

జయంతి కాలనీ పాఠశాలలో...

మండలంలోని నాంచారి మడూరు గ్రామ జయంతి కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎంగా రేఖా కుమారి, ఎంఈఓ గా రేణుక, ఉపాధ్యాయులుగా పలువురు వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం రవీందర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమతా, రవీందర్ , యాకూబీ, సిఆర్పి వీణ, కళ్యాణి పాల్గొన్నారు.

16న అల్లు శ్రీనివాస్‌రెడ్డి సంస్మరణ సభ

నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మహబూబాబాద్ టూ టౌన్ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి సంస్మరణ సభ ఈ నెల 16న ఆదివారం ఉదయం 10 గంటలకు మానుకోటలోని ఆర్తి గార్డెన్లో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు డిసెంబర్ 21న బ్రెయిన్ స్ట్రోక్‌తో హైదరాబాద్ హాస్పిటల్లో చేరిన శ్రీనివాస్‌రెడ్డి చికిత్స పొందుతూ మార్చి 6వ తేదీన మృతి చెందారని తెలిపారు.ఈ సంస్కరణ సభకు సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య, సీనియర్ నాయకులు జి రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి పాల్గొంటారని తెలిపారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని పోచారం ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి,తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ఆకట్టుకున్నారు. ఎంఈవో గా రక్షిత్, ప్రధానోపాధ్యాయురాలుగా వైష్ణవి, ఉపాధ్యాయులుగా రిషిత, సిరివెన్నల, మాధురి, మహేష్, వైష్ణవి వ్యవహరించి అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితయడానికి ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏఏపీసీ చైర్మన్ బానోత్ సునీత, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్‌తో కలిసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోట మురళి, అంగన్వాడీ టీచర్ ఝాన్సీ, విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యా ర్థులకు పాఠ్యాంశాలు బోధించారు. కలెక్టర్, ప్రజా ప్రతి నిధులు, ఉన్నతాధికారుల వేష ధారణలో విద్యార్థులు వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్య నారాయణ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగిఉన్న మేదోసంపత్తి, సృజనాత్మకత వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సౌభాగ్య పాల్గొన్నారు.

వ్యవసాయ కమిషన్ చైర్మన్ ను కలిసిన రైతు సంఘం

నవతెలంగాణ కాశిబుగ్గ

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు సంఘం ప్రతినిధులు గురువారం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి మార్కెట్ కు తీసుకువస్తే అనేక రకాలుగా చార్జీలు వేస్తూ రైతులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై ఆర్థిక భారం తగ్గాలంటే దాడువాయి చార్జీలను మార్కెట్ కమిటీ భరించే విధంగా చూడాలన్నారు. రైతులకు మార్కెట్లో కొన్ని ఖర్చులు తగ్గించడం వల్ల పంట అమ్ముకోవడానికి వచ్చే రైతులు సంతోషంగా భారీ పంటను అమ్ముకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. కార్యక్రమంలో ఈసంఘం నాయకులు ఓదెల రాజయ్య, ఊరటి హంసరెడ్డి పాల్గొన్నారు.